ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 01, మార్చి 2023 16 పేజీలు



16లో...

## పోలీస్‌శాఖలో ఆర్మడ్ రిజర్వ్ విభాగం పాత్ర చాలా కీలకం

- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

# రాయితీపై మహిళా సంఘాలకు సౌర యూనిట్లు



**ఖమ్మం, ప్రభాతవార్త :** గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్త్రీ నిధి నుండి రుణ సౌకర్యం కల్పించి ఇళ్లపై సోలార్ యూనిట్‌లు ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ మేరకు మహిళా సంఘాల సభ్యులకు అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. రాష్ట్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ(టిఎస్ రెడ్కో) సౌర విద్యుత్ యూనిట్‌లు మంజూరు చేస్తుంది. ఇందులో భాగంగానే ఇప్పటికే పలు ప్రాంతాలకు అవసరాలకనుగుణంగా సోలార్ యూనిట్లు కూడా మంజూరు చేసింది. యూనిట్ల మంజూరుకు టిఎస్ రెడ్కో పలు నియమ నిబంధనలు కూడా రూపొందించి వాటి ప్రకారం యూనిట్లు మంజూరు చేయాలని నిర్ణయించింది.

2 లో..

- స్త్రీ నిధి నుండి రుణాలు
- సామర్థ్యం మేరకు ఇళ్లపై పలకల ఏర్పాటు
- అవగాహన కల్పిస్తున్న అధికారులు



## కుక్కల దాడిలో చిన్నారికి తీవ్ర గాయాలు

**కంటిచూపు కష్టమన్న డాక్టర్లు**

చిన్నారి కంటిపై కుక్కలు గాయపరచడంతో కనుచూపునకు దూరమైన పరిస్థితి బోనకల్లు గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మందా పుల్లయ్య, మంద రేణుక దంపతుల చిన్న పాప జస్మిత కుడి కన్నుపై కుక్కలు గాయపరిచాయి. మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని కంటి తీసుకువెళ్లి పరీక్షలు చేయించారు. కాగా డాక్టర్లు చూపు కష్టమని తల్లిదండ్రులతో వెల్లడించారు.



5లో...

## వైరా మత్స్యశాఖ అధికారి బుచ్చిబాబు సస్పెండ్



మత్స్యశాఖ అధికారి బుచ్చిబాబు



ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి మురళి

**ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి మురళిని విధుల నుంచి తొలగింపు**

**వైరా, ఫిబ్రవరి28, ప్రభాతవార్త:** వైరా మత్స్యశాఖ కార్యాలయంలో డిసెంబర్22, 2022న అవినీతి నిరోధకశాఖ అధికారులు మత్స్యశాఖలో పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిని అవినీతిపై అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విచారించిన అధికారులు సోమవారం వైరా మత్స్యశాఖ అధికారి బుచ్చిబాబు అవినీతిలో పాత్ర ఉందనే నేపథ్యంలో సమాచారం సేకరించిన అధికారులు బుచ్చిబాబును విధుల నుంచి సస్పెండ్ చేశారు. అదేవిధంగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి మురళిని విధుల నుంచి పూర్తిగా తొలగిస్తూ ఆదేశాలను జారీ చేశారు. మత్స్యశాఖ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టినప్పటి నుండి బుచ్చిబాబుపై అవినీతి ఆరోపణలు లేకపోలేదు.

ఈ క్రమంలో వీరి అవినీతిపై వైరా మత్స్య కార్మికులు జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. తర్వాత ఏసిపి అధికారులు వీరిని అదుపులోకి తీసుకొని విచారించిన అనంతరం విధుల నుంచి బుచ్చిబాబును సస్పెండ్ చేస్తూ, మురళిని తొలగిస్తూ ఆదేశాలు జారీ చేశారు.



8లో...

## అడవికి అంటుకుంటున్న మంటలు

- అగ్నికి ఆహుతి అయిన జామాయిల్ తోటలు



16లో...

## మార్చి 3వ తేదీన సువర్ణ ద్వాదశ వాహన ప్రతిష్ట

-వివరాలను వెల్లడించిన డా.ఎస్.ఎల్.కాంతారావు

-ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన పట్టణ ప్రముఖులు

## మహిళా సంఘాలకు సౌర యూనిట్లు

**(మొదటి పేజీ తరువాయి..)**

రోజు రోజుకు విద్యుత్ వినియోగం పెరుగుతుంది. గృహ, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో విద్యుత్ కనెక్షన్లు కూడా పెరుగుతున్నాయి. విద్యుత్ వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం కనెక్షన్‌లను మంజూరు చేస్తుంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం చత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుండి విద్యుత్ కొనుగోలు చేసుకుని సరఫరా చేస్తున్న సంగతి తెలిసిందే. విద్యుత్ వినియోగం పెరిగిన నేపథ్యంలో సౌర విద్యుత్ సౌకర్యం కూడా కల్పించుకుంటున్నారు. సూర్యరశ్మి నుండి తయారయ్యే విద్యుత్ శక్తిని సౌర విద్యుత్‌గా పేర్కొంటారు. 1980లో వ్యాపార అవసరాలకు సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ప్లాంట్‌ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ఖర్చు తగ్గడంతో లక్షల కొలది సౌర పలకలు విద్యుత్ గ్రిడ్‌లో భాగం కావడం మొదలైంది. సోలార్ ప్యానల్‌లోని ఫోటో వోల్టాయిక్ సెల్స్ వెలుతురును ఎలక్ట్రాన్లుగా రూపాంతరం చేస్తాయి. ఆ వెలుతురును ఫోటో వోల్టాయిక్ సెల్స్ ఎలక్ట్రాన్లుగా మార్చి తద్వారా విద్యుత్‌శక్తిగా రూపాంతరం చేస్తాయి. విద్యుత్ వినియోగం పెరుగుతుండడంతో ఒక వైపు విద్యుత్ కోతలు కూడా విధిస్తున్నారు. ఫలితంగా జనం ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలోనే సోలార్ పవర్ యూనిట్స్‌ను ఏర్పాటు చేసుకుని విద్యుత్ సమస్యను నివారించుకుంటున్నారు. ఇళ్లల్లో వాడే ఎలక్ట్రిక్ పరికరాలకు అనుగుణంగా కిలో వాట్ కెపాసిటితో సోలార్ పవర్ యూనిట్ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఒక కిలో వాట్ సోలార్ యూనిట్ ఐదు యూనిట్‌ల పవర్ జనరేట్ చేస్తుందని అంచనా. విద్యుత్ చార్జీలు పెరగడంతో పేద, మధ్య తరగతి వారు బిల్లులు చెల్లించడం భారంగా పరిణమించింది. సోలార్ యూనిట్స్ ఏర్పాటు చేసుకునే స్థోమత కొందరికి ఉండదు. మరికొందరి ఇళ్లపై అవసరమైన సామర్ధ్యంతో కూడిన సౌర పలకలు ఏర్పాటు చేసుకుంటున్నారు. విద్యుత్ సమస్యను అధిగమిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం మహిళా సంఘాలకు సోలార్ యూనిట్‌ల ఏర్పాటుకు అవకాశం కల్పిస్తుంది. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్త్రీ నిధి నుండి రుణ సౌకర్యం కల్పించి ఇళ్లపై సోలార్ యూనిట్‌లు ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ మేరకు మహిళా సంఘాల సభ్యులకు అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. రాష్ట్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ(టిఎస్ రెడ్కో) సౌర విద్యుత్ యూనిట్‌లు మంజూరు చేస్తుంది. ఇందులో భాగంగానే ఇప్పటికే పలు ప్రాంతాలకు అవసరాలకనుగుణంగా సోలార్ యూనిట్లు కూడా మంజూరు చేసింది. యూనిట్ల మంజూరుకు టిఎస్ రెడ్కో పలు నియమ నిబంధనలు కూడా రూపొందించి వాటి ప్రకారం యూనిట్లు మంజూరు చేయాలని నిర్ణయించింది. ఆర్‌సిసి మిద్దె కలిగిన ఇళ్లు ఉండాలి. రెడ్కో సంస్థ నిర్ణయించిన నెలవారీగా వచ్చే ఇంటి విద్యుత్ బిల్లు ప్రకారం యూనిట్‌ను మంజూరు చేస్తారు. మహిళా సంఘాలకు రాయితీపై యూనిట్లు మంజూరు చేసేలా సదరు సంస్థ నిర్ణయించింది. మహిళా సంఘాల సభ్యులకు 2 నుండి 3 కిలో వాట్‌ల సామర్థ్యం కలిగిన సౌర విద్యుత్ పలకలను సబ్సిడీపై మంజూరు చేస్తారు. అంతేగాక ఇంటిపై ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటారు. 2 కిలోల వాట్‌ల సౌర విద్యుత్ యూనిట్ ద్వారా రోజు 8 యూనిట్‌ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని అధికారులు పేర్కొంటున్నారు. నెలకు 150 నుండి 250 యూనిట్‌ల వరకు విద్యుత్ వినియోగించే మధ్య తరగతి కుటుంబాలు 2 కిలో వాట్‌ల సామర్థ్యం కలిగిన సౌర విద్యుత్ యూనిట్‌ను ఏర్పాటు చేసుకోవాలి. 350 యూనిట్‌ల వరకు విద్యుత్ వినియోగించే వారు 3 కిలోవాట్‌ల సామర్థ్యం కలిగిన సౌర విద్యుత్‌ను ఏర్పాటు చేసుకుంటే సరిపోతుంది. సౌర విద్యుత్‌తో పలు ప్రయోజనాలు కలుగుతున్న నేపథ్యంలో స్త్రీ నిధి నుండి రుణ సదుపాయం కల్పించి మహిళా సంఘాల సభ్యులకు సోలార్ యూనిట్లు మంజూరు చేయనున్నారు. విద్యుత్ బిల్లులు కూడా తగ్గుతాయి. కిలో వాట్స్‌ను బట్టి యూనిట్ విలువలను ప్రభుత్వం నిర్ణయించింది. రాయితీలు సైతం యూనిట్ సామర్థ్యం, కిలోవాట్స్ ప్రకారం నిర్ణయించారు. యూనిట్ విలువ ప్రకారమే రాయితీ సౌకర్యం కూడా కల్పించారు. లబ్దిదారుల వాటా కూడా ఉంటుంది. లబ్దిదారులు చెల్లించాల్సిన ఈఎంఐ కూడా సంస్థ నిర్ణయించింది. ఈ అంశాలన్నింటిపై డిఆర్‌డిఎ అధికారులు మహిళలకు అవగాహన కల్పిస్తూ ఇళ్లపై సోలార్ యూనిట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. సౌర యూనిట్‌ల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ మిగిలితే పవర్ గ్రిడ్‌లకు విక్రయించుకునే అవకాశం కూడా టిఎస్ రెడ్కో కల్పిస్తుందని అధికారులు పేర్కొంటున్నారు. మిగిలిన విద్యుత్ విక్రయించగా వచ్చే ఆదాయంతో తీసుకున్న రుణాన్ని కూడా చెల్లించుకోవచ్చు. సౌర విద్యుత్ యూనిట్ ఏర్పాటు చేస్తే 20 - 25 ఏళ్ల వరకు పలకలు పనిచేస్తాయని పేర్కొంటున్నారు. లబ్దిదారులకు అవగాహన కల్పిస్తూ ఎంపిక కూడా చేస్తున్నారు. ఈ యూనిట్‌ల ఏర్పాటు విషయంలో గ్యారెంటీ కూడా ఇస్తున్నారు. మహిళా సంఘాల సభ్యులకు ఇదొక మంచి అవకాశం కావడంతో ఉపయోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు.

## రూపురేఖలు మారనున్న జనగామ రైల్వేస్టేషన్

**అధునాతన హంగులతో పునఃనిర్మాణం**

**అమృత్ భారత్ రైల్వేస్టేషన్ స్కీమ్‌లో జనగామకు చోటు**

**రైల్వేస్టేషన్‌ను సందర్శించిన డీఆర్‌ఎం అభయ్‌కుమార్ గుప్తా**



**జనగామ, ఫిబ్రవరి 28ప్రభాతవార్త :**

పోరాటాల గడ్డపై ఎంతో పేరుగాంచిన జనగామ రైల్వేస్టేషన్ అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. ఇటీవలె కేంద్రప్రభుత్వం విడుదల చేసిన అమృత్ భారత్ రైల్వేస్టేషన్ స్కీమ్‌లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 20స్టేషన్‌లు ఎంపిక చేయబడ్డాయి. ఈ స్కీమ్‌లో జనగామ స్టేషన్‌కు 7వ స్థానం దక్కడం జరిగింది. ఇందులో భాగంగా మంగళవారం దక్షిణమధ్య డివిజనల్ రైల్వే మేనేజర్ అభయ్‌కుమార్‌గుప్తా జనగామ రైల్వేస్టేషన్‌ను సందర్శించారు. ఈ క్రమంలో ఆయన స్టేషన్ పరిసర ప్రాంతాల్లో అధికారులతో కలిసి అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ఇందులో ముఖనయంగా తొలిదశలో ఒకటో ప్లాట్‌ఫామ్‌పై నూతన బుకింగ్ కౌంటర్, స్టేషన్ మేనేజర్ కార్యాలయంలోపాటు నూతన పోలీస్‌స్టేషన్, ఎక్స్‌లేటర్, నూతన ఫుట్‌వోర్ బ్రిడ్జి, స్టేషన్ బయట గార్డెన్‌తోపాటు లోపలికి బయటకు వెళ్లుదారులకు సంబంధించిన రెండు దారులు ఏర్పాటు చేయనున్నారు. అలాగే రెండవ నెంబర్ ప్లాట్‌ఫామ్‌తోపాటు మూడవ నంబర్ ప్లాట్‌ఫామ్ ఏర్పాటు చేసి మరో బుకింగ్ కౌంటర్‌తోపాటు గ్రీనరీ, స్టేషన్ భద్రతలకు సంబంధించిన అధునాతన హంగులతో పునఃనిర్మాణం చేపట్టడం జరుగుతుందని రైల్వే అధికారులు తెలిపారు. జనగామకు చేరుకున్న డీఆర్‌ఎం అభయ్‌కుమార్ గుప్తాకు బీజేపీ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్రగుప్తా, అజారుద్దీన్, స్టేషన్ మేనేజర్ శ్రీహరి, డిప్యూటీ స్టేషన్ మేనేజర్ సురేష్ స్వాగతం పలికారు. అలాగే దక్షిణమధ్య రైల్వేపోలీస్ కమిషనర్ స్టేషన్ విభాగాలను పరిశీలించి రైల్వేపోలీసులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో రైల్వే జీఆర్‌పి సుదర్శన్, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## స్వచ్ఛ భారత్‌లో మరోసారి తెలంగాణ నెంబర్ వన్

**త్రీస్టార్, ఫోర్ స్టార్ విభాగాల్లో మొదటి మూడింట్లో రెండు స్తానాలు**

**స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2023 అవార్డులను ప్రకటించిన భారత ప్రభుత్వం**

**అక్టోబర్- డిసెంబర్ క్వార్టర్ వార్డులో టాప్‌గా నిలిచిన మన రాష్ట్రం**

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

స్వచ్ఛ భారత్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం ప్రతి మూడు నెలల కోసారి ప్రకటిస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ అవార్డుల్లో మరోసారి తెలంగాణ తన సత్తా చాటింద.ఇ రెండు వేర్వేరు విభాగాల్లో మొదటి మూడు స్థానాల్లో రెండు స్థానాలు దక్కించుకుని దేశంలోనే నెంబర్ వన్‌గా మరోసారి తెలంగాణ తలెత్తుకొని నిలిచింది. స్టార్ త్రీ విభాగంలో తెలంగాణలోని సిద్దిపేట జిల్లా, జగిత్యాల జిల్లాలు దేశంలో మొదటి రెండు స్థానాల్లో నిలిచాయి. మూడో స్థానంలో కేరళ, రాష్ట్రంలోని కొట్టాయం జిల్లా నిలిచింది. అలాగే స్టార్ ఫోర్ విభాగంలో తెలంగాణలో రాజన్న సిరిసిల్ల జిల్లా, 2వ స్థానంలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ జిల్లా రాగా, మూడవ స్థానాన్ని తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా దక్కించుకుంది. కాగా గతంలోనూ స్వచ్ఛ సర్వేక్షన్‌లో ప్రకటించే ప్రతి అవార్డుల్లోనూ తెలంగాణ మొదటి మూడు స్థానాల్లో నిలుస్తూనే ఉంది. గ్రామ, మండల జిల్లా రాష్ట్ర స్థాయిలో అనేక అవార్డులు వస్తూనే ఉన్నాయి. ఈ అవార్డులు రావడంలో రాష్ట్ర స్థాయిలో కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారుల నుంచి స్థానికంగా గ్రామ



సిబ్బంది వరకు అందరి కృషి ఉందన్నారు. వాళ్లందరినీ మంత్రి అభినందించారు. ఈ నేపథ్యంలో ఈ అవార్డులు వచ్చిన సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభిశృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆయా జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలను అభినందించారు. వరంగల్, హనుమకొండలోని తన క్యాంపు కార్యాలయంలో మాట్లాడిన మంత్రి నిధులు ఇవ్వకుండా, అవార్డులు ఇస్తున్న కేంద్రానికి ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. అలాగే పల్లె ప్రగతి వెంట వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సీఎం కేసీఆర్‌కి వల్లే ఈ అవార్డులు దక్కుతున్నాయని, నిధులు, విదులు ఇచ్చిన స్థానిక సంస్థల బలోపేతానికి పని చేస్తున్న కేసిఆర్‌కి మంత్రి ఎర్రబెల్లి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

## 2015లో చేసుకున్న ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ఆధార్‌ను నవీకరణ (అప్‌డేట్) చేసుకోవలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో జిల్లాస్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, డీసీపీ సీతారాంలతో జిల్లా కలెక్టర్ శివలింగయ్య నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధి పథకాలు, పౌర సేవలను పొందాలనుకునేవారు ఆధార్ అప్‌డేట్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. వివిధ ఉద్యోగాల దరఖాస్తులు, బ్యాంకు ఖాతాలు, ధ్రువపత్రాలు పొందేందుకు స్థలాల రిజిస్ట్రేషన్, సిమ్‌కార్డు తీసుకునేందుకు, రేషన్‌కార్డు పొందడం వంటి పలు సేవలు సులభంగా పొందాలంటే ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు సూచించారు. ఆధార్ ఆధారంగా కొనసాగుతున్న సేవలను భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్డు వివరాలు పునరుద్ధరించుకోవాలని కలెక్టర్ అన్నారు. 18సంవత్సరాల లోపు ఆధార్ నమోదు, నవీకరణలు వందశాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పుట్టిన పిల్లలకు ఆధార్ పొందేలా ఆస్పత్రుల్లోనే చర్యలు చేపడుతున్నట్లు, అన్ని ఆస్పత్రుల్లో ఈ ప్రక్రియ జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో ఆధార్ ప్రక్రియ చేపట్టి వందశాతం పూర్తి కార్యాచరణ చేయాలన్నారు. 15సంవత్సరాల లోపు పిల్లలకు ఆధార్ అప్‌డేట్ చేయడం పూర్తి ఉచితంగా రెండుసార్లు అవకాశం ఉందని, విద్యాసంస్థలతో సమన్వయం చేసుకుని పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆధార్ అప్‌డేట్‌కు సంబంధించిన సమాచారం, వివరాల కొరకు టోల్‌ఫ్రీ నంబర్ 1947,లేదా వెబ్‌సైట్‌ను వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ఎన్ఐసీ రాంప్రసాద్, ఈడీఎం దుర్గారావు, జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



## కంటి వెలుగు కార్యక్రమాన్ని జయవంతం చేయ్యండి

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**ఎల్కతుర్తి,ప్రభాతవార్త**

మండలంలోని బావుపెట్ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్క్రిప్ట్ రిడింగ్ గ్లాస్‌లు అందుబాటులో ఉన్నాయని ప్రజల్లో మంచి స్పందన ఏర్పాటు చేయాలని ప్రతి ఒక్కరికీ కంటి చూపు పరీక్షలు నిర్వహించాలని సూచించారు. అలాగే మన ఊరు మన బడి కార్యక్రమ వివరాలను ఎంపీడీవో, ఈవో, ఆర్డివోలను అడిగి తెలుసుకున్నారు. మండలంలో త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.సంబందించిన బడె జ్టట్ అధికారులను ఏఈలు, డిఈలు నిర్లక్ష్యంగా ఉండకూడదని వాటి పర్యవేక్షణ కచ్చితంగా ఉండాలని పాఠశాలలో వసతులపై పర్యవేక్షణ చేసి పనులు చేయించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న,సర్పంచ్ దాట్లా రాముడు, ఎంపీటీసీ ఇంద్ర సేనరెడ్డి, డిఎంహెచ్‌వో సాంబశివరావు,జిల్లా కంట్రోల్ ఆఫీసర్ చొక్కయ్య, సయ్యద్ ఇన్ ఖాదర్ అహ్మద్ క్యాంప్ ఆఫీసర్ వర్ష,ఆప్కోతో మైక్ ఆఫీసర్ రవీందర్‌రెడ్డి,తాహాశీల్దార్ రవీందర్‌రెడ్డి, మొహినొద్దిన్, కేకే జూపెద్ద హెల్త్ ఆఫీసర్ ఆప్తోమెట్రిస్ట్ ఎం.శ్వేత, డిఈవో షాహిద్, ల్యాబ్ అసిస్టెంట్ వకుళ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ పండుగ ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి

**రాయపర్తి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

రాయపర్తి మండలంలోని గణేష్‌కుంట తండాలో మంగళవారం జరిగిన శ్రీ అంజనేయస్వామి బొడ్రాయి పున: ప్రతిష్ట దుర్గమ్మ పండుగ ఉత్సవాల్లో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్నారు. అనంతరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. తండాలో ఇంటింటికి తిరిగి గ్రామస్తులను పలకరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నర్సింహానాయక్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్‌వరెడ్డి, రైతు బందు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, జిల్లా నాయకులు కాంచనపల్లి వనజరాణి, మండల ఉపాధ్యక్షులు ఎండి.నహీం, ఉంద్రాతి సతీష్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రెంటాల గోవర్ధన్‌రెడ్డి, ఎంపిటిసి ఫోరం మండల అధ్యక్షుడు ఐత రాంచందర్, మునావత్ సుజాత నర్సింహానాయక్, గారే నర్సయ్య, భూక్య భద్రునాయక్, దీప్లానాయక్, కోదాడ దయాకర్‌రావు, సూదుల దేవేందర్, చిన్నాల వనజ లక్ష్మినారాయణ, లేతాకుల యాదవరెడ్డి, గాదె రవీందర్‌రెడ్డి, గూడెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్ పోటీల్లో రాణిస్తున్న మద్దులపల్లి విద్యార్థిని కె.రాజేశ్వరి

రాష్ట్రస్థాయి పోటీల్లో షాట్‌పుట్‌లో కనపరిచిన అరుదైన ప్రతిభ- ఇప్పటికే 5గోల్డ్ మెడల్స్‌ను సాధించి సత్తాను చాటి చెప్పిన రాజేశ్వరి





కామేపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన గోపి, రాధా దంపతుల కుమార్తె కె.రాజేశ్వరి అథ్లెటిక్స్ పోటీల్లో రాణిస్తుంది. హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం (ఏఎన్ఎస్)లో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో అరుదైన ప్రతిభను కనబరచి ఆదర్శంగా నిలిచింది. షాట్‌పుట్ పోటీల్లో సత్తాను చాటి చెప్పింది. ఇప్పటికే రాజేశ్వరి రాష్ట్ర స్థాయిలో 5గోల్డ్ మెడల్స్ ను కైవసం చేసుకుంది. జూనియర్ నేషనల్ ఇన్ అస్సాం, సౌత్ జోన్ ఇన్ కేరళ షాట్‌పుట్ పోటీల్లో ప్రథమ శ్రేణిలో నిలిచింది. అథ్లేటిక్స్ అస్సాం యూత్ గేమ్స్‌లో కూడా అర్హతను సాధించింది. కర్ణాటక, ఉడిపిలో కూడా షాట్‌పుట్ పోటీల్లో విజేతగా నిలిచింది. అథ్లెటిక్స్ రంగంలో రాణిస్తున్న రాజేశ్వరి ప్రతిభను గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పక్షాల శ్రేణులు, మండల వాసులు, క్రీడాకారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు మంగళవారం ప్రశంసించారు. ప్రతిభను కొనియాడుతూ అభినందించారు. మరింతగా రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. కాగా రాజేశ్వరి తల్లిదండ్రులకు సైతం వారు శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ చైతన్య టెక్నోలో సైన్స్ డే వేడుకలు



కార్పొరేషన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : పట్టణంలోని మామిళ్లగూడెం శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో మంగళవారం సైన్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐ శ్రీధర్ హాజరై విద్యార్థులకు శాస్త్రవేత్తల గురించి వివరించి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కలల్ని కనండి వాటిని సాకరం చేసుకోండి అనే సూక్తి తెలిపారు. పిల్లల అందరూ భవిష్యతులో ప్రయోజకలుకావడానికి ఏలాంటి కృషి చేయాలో చెప్పారు. కృషి పట్టుదల ఉంటే మంచి స్థాయికి చేరుకోవచ్చునన్నారు. ఈప్రదర్శనలో వైర్లెస్ పవర్ ట్రాన్స్మిషన్ ఆన్ ఫ్యూచర్‌రోడ్స్, ఫోటొసింతేసెస్, రోబోటిక్ కార్, మిస్సైల్ లాంచర్, ఫెటల్ డెవలప్‌మెంట్ , హైడ్రాలిక్ లిఫ్ట్‌బ్రిడ్జ్, డ్రిప్ ఇరిగేషన్ సిస్టం వంటివి తనను ఎంతో ఆకర్షించాయని తెలిపారు. విద్యా ర్థులకు బహుమతులు అందచేశారు. విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, డిజిఎం చేతన్, ఆర్ఐ జయప్రకాష్, ప్రిన్సిపాల్ నీరజ, అకాడమిక్ కో ఆర్డినేటర్ నాగేందర్, డీన్ అకిల్‌రాజ్. ప్రైమరీ ఇన్‌చార్జి ఝాన్సీ, గీత, పాల్గొన్నారు.

## అంకిత భావంతో పనిచేసి లక్ష్యాలను సాధించాలి



కామేపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: ఎఫ్ఎల్ఎన్ అమలులో ఉపాధ్యాయులు ముందుండాలని, నిర్దేశించిన లక్ష్యాల సాధనకు అంకిత భావంతో పనిచేయాలని హెచ్ఎం ఎం.ఉమాశంకర్ పిలుపు నిచ్చారు. సైన్స్ దినోత్సవం సందర్భంగా కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను మండల విద్యాధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు, మండల నోడల్ అధికారి శాంతిసుధ, ఎస్ఎంసి చైర్మెన్ అమిరిబోయిన తిరపయ్య సందర్శించి విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. విజేతలను అభినందించారు. సైన్స్‌పై ఉపాధ్యా యులు మక్కువను పెంచుకోవాలని, సైన్స్ వలన కలిగే ప్రయోజనాలపై సంపూర్ణ అవగాహన అలవర్చుకోవాలని కోరారు. విద్యార్థులు హెచ్ఎం, ఉపాధ్యాయులకు పరీక్షలు నిర్వహించారు. సైన్స్ దినోత్సవ ప్రాధాన్యతను పాఠశాల చైర్మెన్ తిరపయ్య విద్యార్థులను స్వయంగా అడిగితెలుసుకున్నారు. ఎఫ్ఎల్ఎన్ అమలులో అలసత్వం వహించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు రమణ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### విజేతలకు బహుమతులు ప్రధానం

సైన్సులో విద్యార్థులు ప్రతిభను కనబర్చాలని కామేపల్లి మండలం ముచ్చర్ల సర్పంచ్ జాటోత్



జాయ్ లూసి కోరారు. ముచ్చర్ల, జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్సు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ముగ్గుల ద్వారా సైన్సు బొమ్మలను గీసి, వివిధ రకాల రంగులతో తీర్చిదిద్దారు. ముగ్గులు, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్పంచ్ లూసీ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామేశ్వరరావు, సైన్స్ టీచర్ పెసర ప్రభాకర్‌రెడ్డి, రఘు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో యువకుడికి జైలు శిక్ష

భద్రాచలం క్రైం ప్రభాతవార్త: గంజాయి కేసులో యువకుడికి జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి(స్పెషల్ జడ్జి ఫర్ ఎన్‌డిపిఎస్ యాక్ట్) ఎం.శ్యాంశ్రీ మంగళవారం తీర్పు వెల్లడించారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి.. 2018న అప్పటి భద్రాచలం టౌన్ పి.సత్యనారాయణ రెడ్డి బృందం వాహనముల తనిఖీ చేస్తుండగా వారికి అందిన సమాచారం మేరకు కూనవరం రోడ్, కుంట నుండి హైదరాబాద్ వెళ్లు విజయవాడ డిపో బస్సు నెంబరు ఏపీ 29 3554 ఏపీఎస్ ఆర్టీసీ బస్‌ను ఆపగా అనుమానాస్పదంగా ఏడుగురు వ్యక్తులు ఉండగా, వారి బ్యాగులు వెతకగా 69కేజీల గంజాయి లభ్యమయ్యింది. వాటి విలువ రూ.3,45,000లు ఉంటుందని అంచనా వేశారు. పంచనామా ద్వారా సీజ్ చేసి సిఐ ఫిర్యాదు మేరకు అప్పటి ఏఎస్ఐ జి.ఏసోబు కేసు నమోదు చేసుకున్నాడు. అనంతరం వాటిని పంచనామా ద్వారా సీజ్ చేసి మల్కానిగిరి జిల్లా తుండపల్లి పంచాయతీ ఎంబి-4కు చెందిన గోపాల్ హాల్దర్, దీపంకర్ నామ, సంతోష్ సర్కార్, అలీ ఖాన్, రాజీవ్ కుమార్ పటేల్, స్వామి సర్కార్, సోమాలి లను కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు. దర్యాప్తు అనంతరం కోర్టులో 8 మంది సాక్షులను విచారించారు. వాదోపవాదాలు అనంతరం హైదరాబాద్ అంబేద్కర్ నగర తుసు బుర్ర ఆసిఫ్‌నగర్‌కు చెందిన రాజీవ్‌కుమార్ పటేల్‌కు 10 సంవత్సరములు కఠిన కారాగార శిక్ష, రూ.1,00,000 జరిమాన విధిస్తూ తీర్పు ఇచ్చారు. మిగతా ఆరుగురిపై వారంటూ పెండింగ్‌లో ఉన్నవి. వారిపై సపరేట్ చార్జి షీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కుమ్మరి రామారావు వాదించారు. లైజాన ఆఫీసర్ హరిగోపాల్, భద్రాచలం టౌన్ కోర్టు ఏఎస్ఐ గంజి శశిధర్‌లు సహకరించారు.

## నేరాలు-దారుణాలు

### బ్రెయిన్ ట్యూమర్ ఉన్న వ్యక్తికి ఆర్థిక సహాయం



బోనకల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : మండలం జానికిపురం గ్రామంలో బీఎస్పీ బోనకల్ మండల ఉపాధ్యక్షులు కూతురైనటువంటి సాత్విక జన్మధినాన్ని పురస్కరించుకొని మానవసేవే మాధవసే అనే మానవతాదృక్పథంతో జానకిపురం గ్రామానికి చెందిన బ్రెయిన్ ట్యూమర్ అనే వ్యాధితో బాధపడుతున్నటువంటి గద్దల ఏడుకొండలు (సన్నీ)కి తన వంతు ఆర్థిక సహాయపడడం జరిగింది. బీఎస్పీ మండల ఉపాధ్యక్షులు అంతోటి శివ ఈ సందర్బంగా మాట్లాడుతూ.... తోటి మనుషులకు నిస్వార్ధంతో సహాయం చేసినప్పుడు మాత్రమే మానవీయ బంధాలు విలువలు పెంపొందించిన వాళ్ళం, బావితరాలకు స్పూర్తినిచ్చిన వాళ్ళమౌతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ చిలుక వెంకటేశ్వర్లు, బీఎస్పీ చింతకాని మండల అధ్యక్షుడు రమేష్, సురేష్, రమేష్‌నాయక్, అంతోటి వంశి, కోటా, శ్రీకాంత్, స్దానిక పెద్దలు, యువత, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### భక్తిశ్రద్దలతో హనుమాన్ చాలీసా పారాయణం



కామేపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామంలో సువర్చల సహిత శ్రీ అభయాంజనేయస్వామి వారి ఆలయంలో మంగళవారం 11సార్లు హనుమాన్ చాలీసా పారాయణంను అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించారు. భక్తమండలి కన్వీనర్ బైరోజు శ్రీనివాసచారి ఆధ్వర్యంలో భక్తులు, గ్రామస్తులు సాంప్రదాయబద్ధంగా హనుమాన్ చాలీసాను నిర్వహించారు. తొలుత ఆలయంలో ప్రత్యేక పూజలు కూడా నిర్వహించారు. దీంతో గ్రామంలో అధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జర్పుల రామారావు, భక్తమండలికి చెందిన పెరసాని సందీప్, పోరండ్ల నర్సింహారావు, పెరుగు సైదులు, నాగబండి హన్మంతరావు, గొట్టుపర్తి నాగభూషణరావు, ఏపూరి రామారావు, దూదిపాల అనంతరాములు, వర్షిత్, కళ్యాణ్, సిదార్ధ, క్రిష్, సిరి, కొమ్మినేని వీరయ్య తదితరులు పాల్గొన్నారు

### దుమ్ముగూడెంలో ఎక్సైజ్ దాడులు

-నలుగురిపై బైండోవర్ కేసులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం డీటీఎఫ్ కొత్తగూడెం బృందం, భద్రాచలం ఎస్‌హెచ్‌వో బృందం ఉమ్మడిగా దుమ్ముగూడెం మండలంలోని నాటుసారా స్థావరాలపై మంగళవారం దాడులు చేశారు. మండల పరిధిలోని ఛత్తీస్‌ఘడ్ సరిహద్దున ఉన్న సుజ్ఞానపురం గ్రామంలో ఈ దాడులు నిర్వహించి నిల్వ ఉంచిన సుమారు 400ల లీటర్ల బెల్లం ఊటను స్వాధీన పరుచుకుని ధ్వంసం చేశారు. ములకనాపల్లి గ్రామంలో నాటుసారా విక్రయాలు నిర్వహిస్తున్న వారిని పట్టుకుని వారి వద్ద నుండి 10 లీటర్ల నాటుసారాను స్వాధీన పరుచుకున్నారు. నాటుసారా అమ్ముతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని దుమ్ముగూడెం మండల తహసిల్దార్ కే.చంద్రశేఖర్‌రావు ముందు బైండోవర్ చేశారు. నాటుసారా తయారు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ తిరుపతిరావు, సీ.ఐ ముబషీర్, డీటీఎఫ్ ఏఈఎస్ కరంచంద్, సీ.ఐ రాజారెడ్డి, భద్రాచలం ఎస్‌హెచ్‌వో ఎస్కై రహీమున్నీసాభేగం, ఎస్సై రాజేశ్వరరావు, పలువురు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.




## భక్తులకు ఆన్‌లైన్ ద్వారా శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల సెక్టార్‌ల టిక్కెట్ల విక్రయం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామికి మార్చి 22 నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు జరుగుతున్న శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా మార్చి 30వ తేదీన శ్రీస్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం, మార్చి 31వ తేదీన శ్రీస్వామి వారి పుష్కర సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవములను వీక్షించగోరు భక్తుల సౌకర్యార్థమై సెక్టార్ టిక్కెట్లను మార్చి 01,2023 నుండి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచడం జరుగుతుందని దేవస్థాన సహాయ కార్యనిర్వహణాధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల భక్తులు సదరు సెక్టార్ టిక్కెట్లను డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.భద్రాచలంఆన్‌లైన్.కమ్ ద్వారా పొందవచ్చునని అన్నారు. అదేవిధంగా రూ.7,500ల శ్రీరామనవమి కళ్యాణం ఉభయం టిక్కెట్లు కార్యాలయం నందు, ఆలయ టిక్కెట్ కౌంటర్ నందు కూడా విక్రయించబడునని, కావున ఆసక్తి గల భక్తులు దేవస్థాన కార్యాలయ పనివేళలయ యందు సంప్రదించాల్సిందిగా వారు సూచించారు. వివరాలకు 08743 -232428 నెంబర్ సంప్రదించాలని తెలియజేశారు.

## క్రికెట్ టోర్నమెంట్ బోచర్లు విడుదల విడుదల

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలో కేవీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ బ్రోచర్‌లను మంగళవారం లక్ష్మీనగరంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పలువురు ఆదివాసీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఈ నెల 6వ తేదీ నుండి మండల స్థాయి క్రికెట్ పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు తమ టీంల వివరాలను రూ.1000ల ఎంట్రీ ఫీజుతో అందించాలని, ఈ క్రికెట్ పోటీలను దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్ ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు. కేవీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ క్రికెట్ పోటీల్లో క్రీడాకారులు పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కణితి రాముడు, ఆదివాసీ నాయకులు సోయం కామరాజు, మల్లు దొర, ఎంపీటీసీ తిరుపతిరావు, దామెర్ల శ్రీనివాసరావు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాలలో కలశ ప్రతిష్ట పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశా లలోని శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవాలయంలో కలశ ప్రతిష్ట పూజా కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. ఈ నెల 26 నుండి కలశ ప్రతిష్ట పూజలు నిర్వహిస్తున్నారు. మంగళవారం ఉదయం 5 గంటలకు స్వామి వారికి తిరువారాధన, బాలబోగ నివేదన సుందర ఖాండ పారాయణం, నవ కలశాలతో పంచామృత అభిషేకములు, విశేష అలంకరణ, నిత్యహోమం, పూర్ణాహుతి, రాజభోగ నివేదన, తదితర కార్యక్రమాలను వేదపండితులు శాస్త్ర యుక్తంగా నిర్వహించారు. సాయంత్రం ఆదివాసాలకు కలశములకు, ధాన్యాధివాసం, సయ్యాధివాసం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి ఆరగింపు సేవా కాలం, తీర్థప్రసాదాల గోష్టిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆలయ అధికారులు, వేదపండితులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం, చర్ల ప్రధాన రహదారిపై వాహనదారుల ఇబ్బందులు

**-ప్రధాన రహదారి మరమ్మత్తులు చేపట్టాలి**

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు కనుబుద్ధి దేవా**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని భద్రాచలం, చర్ల ప్రధాన రహదారి తూరుబాక బ్రిడ్జి వద్ద నుండి నర్సాపురం గ్రామం వరకు రహదారి మరమ్మత్తులకు గురై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత ఆర్ అండ్ బీ అధికారులు స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్‌మీడియా అధ్యక్షుడు కనుబుద్ధి దేవా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తూరుబాక బ్రిడ్జి సమీపంలో మూలమలుపు వద్ద తారురోడ్డు శిథిలావస్థకు చేరడంతో అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, ఇసుక లారీలు అధికంగా తిరగడం వల్ల తూరుబాక నుండి నర్సాపురం గ్రామం వరకు తారురోడ్డు శిథిలావస్థకు చేరుకుందని సంబంధిత ఆర్ అండ్ బీ అధికారులు తారురోడ్డును రిపేరులు చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. నిత్యం ఎంతో మంది యాత్రికులు దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాలలో ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయానికి స్వామి వారి దర్శనం కోసం వచ్చి వెళ్తుంటారని, ఈ రోడ్డు శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రయాణికులు, యాత్రికులు తీవ్ర ఇబ్బందులకు పాలవుతున్నారని, వాటిని దృష్టిలో ఉంచుకుని ఆర్ అండ్ బీ అధికారులు యుద్ధ ప్రాతిపదికన రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కాలనీల వారిగా గ్రామసభలు నిర్వహించి డబుల్‌బెడ్‌రూంల లబ్ధిదారులను ఎంపిక చేయాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేదలు సొంతిల్లు లేక అనేక సంవత్సరాలు కూలీ పనులు చేసుకుంటూ అద్దెలు కట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇల్లు ప్రభుత్వ అధికారలు ఏకపక్ష నిర్ణయం వల్ల పేదలు నష్టపోతున్నారని మహాజన సోషలిస్టు పార్టీ భద్రాచలం నియోజకవర్గ కో.ఆర్డినేటర్ అలవాల రాజాపెరియర్ అన్నారు. నిజంగా ప్రభుత్వానికి పేద ప్రజలపై ప్రేమ, చిత్తశుద్ధి ఉంటే భద్రాచలం పట్టణంలోని కాలనీల వారీగా ప్రతి కాలనీలో గ్రామసభ నిర్వహించి అర్హులైన పేదలకు డబుల్‌బెడ్‌రూం అక్కడే మంజూరు చేయాలని ప్రభుత్వాధికారులను డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణంలోని మొదటి సారి ఏ విధంగా అయితే కులాలతో, మతాలతో సంబంధం లేకుండా డబుల్ బెడ్‌రూం ఇళ్ళను మంజూరు చేశారో అదేవిధంగా లాటరీ పద్ధతిలో నిజమైన అర్హులందరికి నేరుగా మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొమ్మగిరి వెంకటేశ్వరు, కోట ప్రభాకర్, బొడ్డు సత్యనారాయణ, మహిళా సమాఖ్య నాయకులు మేకల లత, ఇల్లందుల హేమలత, తెల్లం సమ్మక్క, చీరాల పార్వతి, హసీనా షేక్, రాధా, సీతారాం, సమత, రమాదేవీ, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా కనకారావు, నాగప్రసాద్

సారపాక ప్రభాతవార్త:

మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్ ఆదేశానుసారం జిల్లా కమిటీ ఎన్నిక ఇంచార్జి తోడేటీ సత్యనారాయణ ఆధ్వర్యంలో మున్నూరుకాపు కురువృద్ధుడు బెల్లంకొండ రమారావు, నాయకులు గోనె దారూగా, ముత్యాల కిశోర్, వై.కామేశ్వరరావు, మండల మున్నూరుకాపు మిత్రుల సమక్షంలో మంగళవారం బూర్గంపహాడ్ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడుగా వారాల కనకరావు, ప్రధాన కార్యదర్శిగా బత్తిన నాగప్రసాద్, కార్యనిర్వాహక అధ్యగా కోసన అంకబాబు, కోశాధికారిగా గోవిందు వెంకటేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడుగా బెల్లంకొండ వాసుదేవరావు, మహిళా విభాగం మండల అధ్యక్షురాలిగా ఆకుల పద్మ, ప్రధాన కార్యదర్శిగా అంనత లక్ష్మీ, కార్యనిర్వాహక అధ్యక్షురాలిగా పాపినెని సరోజిని, కోశాధికారిగా జాదవుల ప్రమీలను ఎన్నుకున్నారు. అనంతరం కనకారావు, నాగప్రసాద్ మాట్లాడుతూ.. తమపై ఇంత నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు జిల్లా ఇంచార్జికి, రాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ.. ఎల్లప్పుడూ కమిటీ ఆదేశానుసారం పని చేస్తామని తెలిపారు.



# కేసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి -బీజేపీ

**-స్ట్రీట్ కార్నర్ సమావేశాలు విజయవంతం అవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బైక్‌ర్యాలీ**

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 10వ తారీకు నుండి ఈనెల 25వ తారీకు వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజా గోసా బిజెపి భరోసా కార్యక్రమంలో బాగంగా 11 వేల శక్తి కేంద్రాలలో స్ట్రీట్ కార్నర్ మీటింగులు పూర్తయిన సందర్భంగా భద్రాచల పట్టణంలో జరిగిన పది శక్తి కేంద్రం స్ట్రీట్ కార్నర్ మీటింగులు విజయవంతంగా జరిగిన సందర్భంగా మంగళవారం బైక్ ర్యాలీ చేశారు. ముందుగా రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కుంజ సత్యవతి పార్టీ జెండాను ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రజలందరూ స్ట్రీట్ కార్నర్ మీటింగ్లకు సహకరించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో అనేక కార్యక్రమాలను చేయటం జరుగుతుందని, ప్రజలందరూ సహకరించి రాబోయే ఎన్నికలలో బిజెపికి ఓటు వేసి కేసీఆర్ ప్రభుత్వాన్ని దించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ త్రినాధరావు, కో కన్వీనర్ క్రాంతిబాబు, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చేకూరి సతీష్, జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షులు మునిశెట్టి రామ్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శులు చెలుఓయిన వెంకన్న, చక్రవర్తి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పీసీ.కేశవ్, ఉపాధ్యక్షులు సూరత్ సుదర్శన్, ముత్యాల శ్రీనివాస్, గడ్డం శ్రీహరి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు పేరం ఉపేందర్, కిసాన్ మండల అధ్యక్షులు జయరాజు, మండల కార్యదర్శులు కాసాని శ్రీనివాస్, పాండురంగ చారి, ఏ.రాంబాబు, బీజేవైఎం మండల అధ్యక్షలు అన్నం హరీష్, బీజేవైఎం మండల నాయకులు ఓ.సాయి, గోపి. మణికంత, అప్పారావు, భూక్య సాయి, దుమ్ముగూడెం మండల ప్రధాన కార్యదర్శి త్రినాధరెడ్డి, దళిత మోర్చా మండల అధ్యక్షులు వి.క్రాంతిబాబు, మునిశెట్టి అజయ్, ప్రవీణ్, ఏబీవీపీ నగర కార్యదర్శి అన్నం సాయిలక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ నీళ్ళు లేక ఎండిపోతున్న మొక్కజొన్న పంటలు

**జిల్లా మంత్రి, చైర్మన్ నిర్లక్ష్యంతో పాలేరు జలాశయం అడుగంటింది....నీటి నిల్వ చేయాలనే ఆలోచన లేని పాలకులు అవసరమా..?**

బోనకల్, ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త) : సాగర్ నీళ్ళ సమస్యతో వందల ఎకరాల్లో సాగుచేసిన మొక్కజొన్న పంట ఎండిపోతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన సమస్యను ఎన్నిసార్లు అధికారుల ముందు ఎన్నిసార్లు విన్నవించిన నీటి సమస్య మాత్రం ఏ మాత్రం తీర్చడం లేదని వారిని అడిగితే అంటి ముట్టని సమాధానాలు చెప్తున్నారని మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. మండల పరిధిలోని బోనకల్ బ్రాంచ్ కెనాల్ ఆయకట్టు కింద సుమారుగా 35వేల ఎకరాల్లో రైతులు మొక్కజొన్న సాగు చేశారు. సాగు చేసిన నాటినుండి ప్రస్తుతం వరకు మండల రైతన్నలు నీరు కోసం రోడ్డు ఎక్కని రోజు లేదు. అడగని



అధికారి లేదు...? అయినా అధికారుల్లో ఏ మాత్రం చలనం లేదు. బీబీసీకి 1365 క్యూసెక్కుల నీరు రావాల్సి ఉండగా ప్రతిసారి కేవలం 800ల క్యూసెక్కుల అరకొర నీటిని విడుదల చేస్తున్నారన్నారు. జిల్లాలో బాధ్యతమైన పదవిలో ఉన్న మంత్రి చైర్మన్లు రైతు సమస్యలను గాలికి వదిలేసి వారి ప్రచార ఆర్భాటాలకు సమయం కేటాయిస్తున్నారే తప్ప ఏనాడు రైతు సమస్యలనూ, నీటి సమస్యను పట్టించుకున్న దాఖలాలు లేవని వారు ఈ సమావేశంలో దుయ్యబట్టారు. పాలేరు జలాశయం అడుగంటుతుంటే కనీసం పోయ లేకుండా ఉండటం ఏమిటని వాళ్ళు ప్రశ్నించారు. వారబంది ముగిసి 26న విడుదల కావాల్సిన నీళ్ళు 3రోజులుగా జాప్యం చేయడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు వారబంధి మీద 2,3రోజులు అదనంగా రైతులకు పంపిణీ చేసి వారిని ఆదుకోవాలని, లేకపోతే రైతు నష్టపోయి అప్పుల్లో కూరుకుపోయే ప్రమాదం ఉందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్‌కుమార్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు నల్లమోతు సత్యనారాయణ, కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వర రావు, సర్పంచులు ఎర్రంశెట్టి సుబ్బారావు, ములకారపు రవి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్యా భద్రునాయక్, గ్రామాల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మధిర



## జస్మితకు కంటిచూపు కష్టమన్న డాక్టర్లు

బోనకల్, ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త) : కుక్కల దాడిలో 5సంవత్సరాల చిన్నారి కంటిపై కుక్కలు గాయపరచడంతో కనుచూపుకు దూరమైన పరిస్థితి బోనకల్లు గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన మందా పుల్లయ్య, మంద రేణుక దంపతులకు జన్మించిన చిన్న పాప



మంద జస్మిత కుడి కన్ను కుక్కలు గాయపరిచాయన్నారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని ఎల్వీ ప్రసాద్ కంటి తీసుకువెళ్లి పరీక్షలు చేయించినట్లు తెలిపారు. హాస్పిటల్ వైద్యులు జస్మిత కన్నుకు గాయం కావడంతో కంటిచూపు ఆపరేషన్ చేశారు. అనంతరం డాక్టర్లు ఆపరేషన్ చేయగా ఇన్ఫెక్షన్ ఉందని మరోసారి చేయాలని తెలిపినట్లు చెప్పారు. ఈ ప్రయత్నంలో కూడా చూపు కష్టమని హాస్పిటల్ డాక్టర్లు తల్లిదండ్రులతో వెల్లడించారు. తల్లిదండ్రులు మా కూతురికి జరిగినటువంటి నష్టాన్ని ఎవ్వరికి జరగకూడదని ఇకనైనా గ్రామంలో కుక్కల బెడద లేకుండా చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. అదే విధంగా మేము చాలా పేదవాళ్ళం మమ్మల్ని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని కోరుకుంటున్నారు.

## భరత్ పాఠశాలలో ఘనంగా సైన్స్ డే వేడుకలు



మధిర, ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త) : మధిరలోని భరత్ టెక్నో స్కూల్లో మంగళవారం సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ శీలం వెంకటరెడ్డి హాజరై సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ.... విద్యార్థులందరూ సీవీ రామన్‌ని స్ఫూర్తిగా తీసుకొని చక్కగా చదువుకొని జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు, రవీందర్‌రెడ్డి, ఉమా, స్రవంతి, త్రివేణి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గోడ పత్రికలు అందించరాదు : కమిషనర్

మధిర, ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త) : మధిర పట్టణంలో సుందరీకరణ చర్యల్లో భాగంగా చేపట్టిన కార్యక్రమాల ప్రాంతాలలో వాల్ పోస్టర్లు కానీ రాజకీయ పార్టీల ప్రకటనలు గాని రాయడం అంటించడం, ఫ్లెక్సీలోనూ ఏర్పాటు చేయడం చేయరాదని మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి కోరారు. ఈ చర్యలకు భిన్నంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం



జరుగుతుందని ఆమె తెలిపారు. పట్టణంలోని అఖిలపక్ష రాజకీయ నాయకులు విద్యార్థి సంఘాలు ఇతర వర్తక వ్యాపార మార్గాలు సహకరించి తోడ్పాటు అందించాలని ఆమె కోరారు.

## సీపీఐ సీనియర్ నాయకుడు పుచ్చకాయల మృతి

మధిర, ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త) : సీపీఐ పార్టీ సీనియర్ నాయకుడు పుచ్చకాయల పెద్ద నర్సింహారావు అనారోగ్యంతో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో



ఇబ్బంది పడుతూ ఖమ్మం హాస్పటల్‌లో చికిత్స చేయించుకుంటున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. సీపీఐ పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి తుది వరకు పార్టీ కోసం శ్రమించిన పుచ్చకాయల మృతి పట్ల మడుపల్లి గ్రామ శాఖతో పాటు మండల కమిటీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. ఆయన కుటుంబానికి నాయకులు ఊట్ల కొండలరావు, ప్రకాశరావు నాతోపాటు పలువురు సంతాపం ప్రకటించారు. భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ విద్యాలత ఈయన కుటుంబానికి వ్యక్తం చేశారు.

## జాతీయ సైన్స్ దినోత్సవం



ఎర్రుపాలెం, ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త) : ఎర్రుపాలెం జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా మండల పరిధిలోని వివిధ పాఠశాలలో జడ్పీహెచ్ఎస్ ఎర్రుపాలెం, మామునూరు, రామన్నపాలెం, మీనవోలు, రెమిడిచర్ల,జమలాపురం, ప్రభుత్వం ఉన్నత పాఠశాల బనిగండ్లపాడులో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవం లో విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాలు ఎంతగానో ఆకట్టుకున్నాయని, ప్రధానోపాధ్యాయులు తెలిపారు. విద్యార్థుల్లో కొత్త ఆలోచనలతో శాస్త్రవేత్తలుగా తయారు కావాలని ఇంజనీరింగ్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్, మురళీమోహన్‌రావు, డి వెంకటేశ్వర్లు, సంధ్యారాణి, ఉపాధ్యాయులు ఆమంచి సత్యనారాయణ, పాల్గొన్నారు. ఎర్రుపాలెం గురుకుల పాఠశాల లో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో తల్లితండ్రులు కమిటీ మెంబర్స్ కళాశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొని పిల్లల సృజనాత్మకతను అభినందించారు.

## తల్లిదండ్రుల కమిటీ ఇన్వెర్టర్ వితరణ

ఎర్రుపాలెం, ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త) : ఎర్రుపాలెం మండల తెలంగాణ గురుకుల రెసిడెన్షియల్, జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు పరీక్షల సమయం కనుక పరీక్షల సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే పిల్లల చదువుకు ఇబ్బందికలుగకూడదనే సదుద్దేశ్యంతో తల్లిదండ్రులు, కమిటీ సభ్యులందరూ కలిసి రూ. 33,500ల వ్యయంతో ఇన్వర్టర్‌ను కొనుగోలు చేసి తల్లిదండ్రులు, కమిటీ చైర్మన్ పొట్టపింజర చిట్టిబాబు, జనరల్ సెక్రటరీ కోట లోకేశ్వరరావు, వైస్ చైర్మన్ గుడేటి బాబురావు, జాయింట్ సెక్రటరీ మోదుగు సుధాకర్, కమిటీ సభ్యులు జి వెంకటేశ్వర్లు, ఎస్ ముత్యాలరావు, జ్యోతి, రోజా, దేవమణి, కోట రవికుమార్‌ల చేతుల మీదుగా గురుకుల రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపాల్ పద్మావతిలకు అంజదేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల రెసిడెన్షియల్, జూనియర్ కాలేజి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

ఎర్రుపాలెం, ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త) : మంగళవారం తెల్లవారుజామున 4గంటలకు ముందు ఒక గుర్తు తెలియని పురుషుడు (45నుండి55) లు గల వ్యక్తి గంగినేని, ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ల మధ్యన రైలు బండిలో నుండి ప్రమాదవశాత్తు జారి పడి చనిపోయి ఉంటాడు. మృతుడు ఎరుపు, పసుపుల హాఫ్‌హ్యాండ్స్ టి షర్ట్, మెరూన్ కలర్‌పై తెలుపు గీతాల లుంగీ ధరించినాడు. నలుపు, తెలుపు రంగు తల వెంట్రుకలు, బట్టతల, తెలుపు గడ్డం, చామన్‌ఛాయ రంగు చనిపోయిన అతని వద్ద ఏలాంటి గుర్తింపు కార్డులు లేవు. శవాన్ని ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ మార్చురీ రూమ్‌లో భద్రపరిచారు. వివరాలు తెలిసినయెడ ఎస్ వేణుగోపాల్‌రెడ్డి, రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ నెంబర్ 9936414684, 9440700041ను సంప్రదించాలని తెలిపారు.

## ఏపీజీబీ బ్యాంక్ ఖాతాదారులకు అవగాహన సదస్సు




బోనకల్, ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త) : బోనకల్ మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఆధ్వర్యంలో రాయినూతల గ్రామంలో బ్యాంకు ఖాతాదారులకు లావాదేవీల గురించి, బ్యాంకు మేనేజర్ బి సీతారాముల ఆధ్వర్యంలో అవగాన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ... ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన 436, ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన 20, అటలన ఫించన్ యోజన, ప్రమాద భీమా ఇన్సూరెన్స్ గురించి వ్యవసాయ లోన్స్, డ్వాక్రా మహిళలకు లోన్స్ చెల్లించుట గురించి తెలిపారు. డబ్బుల లావాదేవీల్లో ఆర్థిక నేరాలు జరగకుండా ఏలా ఉండాలో మ్యాజిక్ షో ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉపేందర్, గ్రామ దీపికలు కృష్ణకుమారి, శైలజ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఎఫ్ఎల్ఎన్ ప్రగతిపై సమీక్ష

కామేపల్లి, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త) : కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయ కేంద్ర సమావేశం నిర్వహించారు. ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు సమక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. ఉమాశంకర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం, ప్రగతి తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఉపాధ్యాయులకు పలు సలహాలు, సూచనలు చేశారు.

## మైనర్ బాలికపై అత్యాచార కేసులో

### పది సంవత్సరాలు జైలు శిక్ష విధించిన కోర్టు

ముదిగొండ, ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త) : మండలంలోని మాదాపురం గ్రామంలో కోటిరెడ్డి (65) అనే వృద్ధుడు ఒక మైనర్ బాలికపై అత్యాచారం చేశారని 2020లో ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు నమోదు చేయగా ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం సెక్షన్ 31/21 కింద నిందితుడికి 10సంవత్సరాలు జైలు శిక్ష, రూ. 10వేలు జరిమానా విధించారు. నోట్ పోటో కలదు




# కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా హాత్ సే హాత్ జోడో యాత్ర

**- టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ**



*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:*

పీసీసీ అధ్యక్షుడు రేవంతన్నకు తోడుగా కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర నిర్వహించడం జరుగుతుందని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 1,2 వార్డుల్లో ప్రజల కష్టాలు వింటూ వారికి భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కడిగేశ్వారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజల కష్టాలు తీరుతాయని, కాంగ్రెస్ హయాంలోనే మున్సిపాలిటీల్లో అభివృద్ధి జరిగిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇల్లు, చదువుకున్న యువతకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ప్రజలు బీఆర్ఎస్‌కు చెరమగీతం పాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, ఆంతోటి పాల్, కొప్పుల రమేష్, శనగ లక్ష్మణ్, లావుడ్యా నరేష్, ఫక్రుద్దీన్, ఫైజుదీనదన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ధరణిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

*చంద్రుగొండ, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:*



ఎప్పటినుంచో ధరణిలో ఉన్న సమస్యలతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటిని దృష్టిలో ఉంచుకొని ధరణిలో తలెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. మంగళవారం సీపీఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం 24 గంటలు విద్యుత్ ఇస్తున్నామని వాగ్దానమే తప్ప రైతులకు 24 గంటలు విద్యుత్ సరఫరా కావడం లేదని అన్నారు. ఎండలు సమీపిస్తుండటంతో గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా అధికారులు ముందస్తుగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. రుణమాఫీ ఏకకాలంలోనే ఇవ్వాలని కోరారు. పోడు సాగుచేసుకుంటున్న రైతులందరికీ పట్టాలు ఇవ్వాలన్నారు. కార్లపాటి రామనాథం, శ్రీను, బొర్రా కేశవులు పాల్గొన్నారు.

## మూడవరోజు కొనసాగిన ఎంపికలు

*పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:*



ఐటీడీఏ పీవో ఆదేశానుసారం గత మూడు రోజులుగా నిర్వహిసునతన్న బ్యాటరీ టెస్ట్‌లో గిరిజన బాల, బాలికలకు 5వ తరగతి ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశానికి ఎంపికలు నిర్వహించారు. గత మూడు రోజులకు కలిపి బాలురు 280, బాలికలు 181 మంది ఈ టెస్టులో ప్రారంభించారు. బ్యాటరీ టెస్ట్‌లో మెరిట్ ప్రాతిపతికన ఎంపిక చేయడం జరుగుతుంది. ఎంపిక చేయబడ్డ బాల,బాలికలకు మార్చి 18న జరిగే ఫైనల్ సెలక్షన్‌లో పాల్గొనాల్సి న ఉంటుందని, ఈ బ్యాటరీ టెస్ట్ మెరిట్ ప్రాతిపదికన లీస్ట్ తయారు చేసి ఐటీడీఏ పీవో అధికారి అనుమతితో వీరికి తదుపరి ఎంపికలకు చరవాణి ద్వారా సమాచారం ఇవ్వడం జరుగుతుందన్నారు. హెచ్ఎం చందు, పీడీలు సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, బి.వెంకటేశ్వర్లు, నగేష్, మోతిలాల్, హరికృష్ణ, కృష్ణవేణి, రాంబాబు, నాగరాజు, వీరన్న, ప్రసన్న కుమార్‌లు పాల్గొన్నారు.

## బూరం నాగ మరణం బాధాకరమం

*జూలూరుపాడు, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:*



బూరం నాగ మరణం బాధాకరమని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. జూలూరు పాడు మండలంలోని కొత్తూరు పంచాయతీకి చెందిన బూరం నాగ మరణం బాధాకరమని, వారి కుటుంబానికి సీపీఐ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయామని అన్నారు. ఆయన వెంట చంద్ర నరేంద్రకుమార్, గుండెపిన్ని వెంకటేశ్వర్లు, నాగుల్‌మీరా, యాసా రోశయ్య, గార్లపాటి వీరభద్రం, చాంద్‌పాషా, ఎస్‌కే పూల్ సాహెబ్, శివకృష్ణలు పాల్గొన్నారు.

## సీనియర్ పీవో బేతిరాజుకు పదవీ విరమణ సన్మానం

*కొత్తగూడెం, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:*



సింగరేణి సంస్థ పర్సనల్ విభాగంలో సుమారు 35 సంవత్సరాల పాటు పనిచేసి ప్రస్తుతం పర్సనల్ విభాగంలో సీనియర్ పీవోగా ఉన్న బేతిరాజు మంగళవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జీఎం పర్సనల్ వెల్ఫేర్ బసవయ్య ఆయనను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు. ఏఈపీఏటీబీ, కమ్యూనికేషన్ స్పోర్ట్స్, సీపీఆర్ఎంఎస్ అధికారులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయన సేవలను కొనియాడారు. తన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో డీజీఎం ప్సనల్‌లు శ్రీనివాసరావు, ధన్పాల్ శ్రీనివాస్, జీవీ కిరణ్‌కుమార్, వేణుగోపాల్, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, సీనియర్ పీవోలు గట్టు స్వామి, సుశీల్ కుమార్, శివకుమార్, సంతోష్‌కుమార్, రామారావు, పీఏ వరప్రసాద్, సుందర్‌రాజు, ఎంసీ పాస్‌నెట్ పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ ఎస్పీ

*కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:*

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఉదయం 11.30 గంటల నుంచి 12.30 గంటల వరకు డయల్ యువర్ ఎస్పీ ద్వారా ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండనున్నారు. 08744-243666 నంబర్ ద్వారా జిల్లా ప్రజలు ఎస్పీకి తమ సమస్యలను తెలుపుకోవచ్చని విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రజలు పైన తెలిపిన నంబర్‌కు ఫోన్ చేసి ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనే ప్రభుత్వ లక్ష్యం

**- మెగా జాబ్‌మేళాను ప్రారంభించిన ఎమ్మెల్యే వనమా**

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:*



నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనే ప్రభుత్వ లక్ష్యం అని నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. కొత్తగూడెం క్లబ్‌లో జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్‌మేళాను ఆయన జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, విద్యార్థులు కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులను మంచిగా చూసుకోవాలని అన్నారు. కలెక్టర్ అనుదీప్ పాల్గొని ఎంపికైన వారికి నియామక పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, జిల్లా ఉపాధి కల్పన అధికారికి విజేత, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంపీపీ బాదావత్ శాంతి, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, కౌన్సిలర్లు కోలాపురి ధర్మరాజు, రుక్మాంగదర్ బండారి తదితరులు పాల్గొన్నారు. మొత్తం 26కంపెనీలు పాల్గొనగా 2037 మంది ఎంపికైనట్లు అధికారులు తెలిపారు.

## కంటివెలుగు శిబిరం ప్రారంభం

*చుంచుపల్లి, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:*

మండలంలోని విద్యానగర్ పంచాయతీ కార్యాలయంలో కంటివెలుగు పరీక్షా కేంద్రాన్ని సర్పంచ్ బానోత్ గోవిందు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అర్హులైన ప్రతీ ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అవసరమైన వారికి ఉచిత మందులతో పాటు ఉచితంగా కంటి అద్దాలను సైతం అందజేయడం జరుగుతుందని, కావున ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఈవో బాబురావు, జూనియర్ అసిస్టెర్ రవి, వార్డు సభ్యులు కాళిదాసు, పూర్ణ, డాక్టర్ సువర్ణ, ఏఎన్ఎం , నర్సులు, ఆశాలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రత్యేక శ్రద్ధ

**- సకల సౌకర్యాలతో దవాఖానాలు**

*చంద్రుగొండ, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి ఆస్పత్రులను సకల సౌకర్యాలతో తీర్చిదిద్దారు. తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి తన్నీరు హరీష్‌రావు ముఖ్యంగా గర్భిణీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా అన్ని సౌకర్యాలను ప్రభుత్వ ఆస్పత్రుల్లో కల్పించడం జరిగింది. గర్భిణీలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పులు చేయించుకోవడానికి ముందుకు రావడం జరుగుతుంది. చంద్రుగొండ పీహెచ్‌సీలో ఆస్పత్రి సిబ్బంది కూడా అదే విధంగా పలు రాత్రి కూడా ఎంతో శ్రమతో కాన్పులు చేయించడం జరుగుతుంది. రాత్రి డ్యూటీ అయిన స్టాఫ్‌నర్సు అనిత తనవంతు కృషి బాధ్యతతో నార్మల్ డెలివరీలు చేయిస్తున్నారు. గానుగపాడు గ్రామానికి చెందిన యమున, బూరుగు శ్రావణీలకు స్టాఫ్‌నర్సు అనిత సుఖ ప్రసవాలు చేయించినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కనకం తనూజ తెలిపారు. వారికి కేసీఆర్ కిట్లను అందించామన్నారు.

# శ్రీచైతన్యలో జాతీయ సైన్స్ దినోత్సవం

పాల్వంచ, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:
పట్టణంలోని కాంట్రాక్టర్స్ కాలనీలో ఉన్న శ్రీచైతన్య స్కూల్‌లో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ ఎక్స్‌పో నిర్వహించారు. పట్టణ ఎస్సైలు నరేష్, ప్రవీణ్‌కుమార్‌లు పాల్గొని ఈ సైన్స్ ఎక్స్‌పోను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విద్యార్థులు అత్యద్భుతంగా ప్రాజెక్టులు రూపొందించారని, నిత్య జీవతంలో ఉపయోగపడే విధానాన్ని గురించి చక్కగా వివరించారని అన్నారు. అదే విధంగా విద్యతో పాటు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా రికార్డుల్లో అంతర్గతంగా ఉండే ప్రతిభ వెలికి వస్తుందని అన్నారు. ప్రిన్సిపాల్ ఇస్మాయిల్, డీన్ నాగేశ్వరరావు, సీ ఇంచార్జి



నరేష్, ప్రైమరీ ఇంచార్జి వర్ధిని, పీపీటీ ఇంచార్జి శిరీష; ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. సైన్స్ ప్రదర్శనను విజయవంతం చేసినందుకు చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఆర్ఐ జయప్రకాష్, కో ఆర్డినేటర్ కృష్ణారావు, పాఠశాల సిబ్బందిని, ప్రాజెక్టులు రూపొందించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## సేవాలాల్ బంజారా సంఘం ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:
లంబాడీల ఆరాధ్యదైవం శ్రీ సేవాలాల్ మహారాజ్ 284వ జన్మదిన వేడుకలు మహాభోగ్ బండారో కార్యక్రమాన్ని సేవాలాల్ బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు లావుడ్యా ప్రసాద్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహా భోగ్‌బండారో చేశారు. సేవాలాల్ మహారాజ్ చూపిన బాటలో లంబాడి జాతి ప్రయాణించి ముందుకు సాగాలని సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించి భావితరాలకు అందించాలని, ఫిబ్రవరి 15న సేవాలాల్ జయంతిని అధికారిక సెలవు దినంగా ప్రకటించాలని, ఈ జయంతి వేడుకల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం 33 జిల్లాలకు గాను జిల్లాకు కోటి చొప్పున కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రమేష్ నాయక్, జాటోత్ వెంకట్, మాలోత్ రాందాస్ నాయక్, బిందుపల్లవి, వెంకన్న, స్వాతి, కిషన్ నాయక్, జుమ్కిలాల్, హాతీరాం పవార్, అర్జున్‌రావు, మంగీలాల్, మోహన్ నాయక్, రాంబాబులు పాల్గొన్నారు.



## విద్యార్థులంతా సీవీ రామన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

చంద్రుగొండ, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:



విద్యార్థులంతా సైన్స్ పితా మహుడు సర్ సీవీరామన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల చంద్రుగొండ హెచ్ఎం, కాంప్లెక్స్ హెచ్ఎం ఉండేటి ఆనందకుమార్ అన్నారు. చంద్రుగొండ హైస్కూల్‌లో కాంప్లెక్స్ స్థాయి జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సీవీరామన్ ఎఫెక్ట్‌ను 1928 ఫిబ్రవరి 28న కనుగొన్నారని, ఆ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతీ సంవత్సరం ఈ రోజున సైన్స్ దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని అన్నారు. ఈ సైన్స్ మేళాను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రతీ పాఠశాల నుంచి రెండు సైన్స్ ప్రాజెక్టులను ఈ మేళాకు అనుమతించడం జరిగిదన్నారు. ఈ ఎగ్జిబిట్స్ నుంచి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన వారికి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఈ గ్రేడ్ శాస్త్రవేత్త వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు రాజశ్రీ, ఎండీ వాజీద్, ఉమారాణి, కృష్ణ స్వరూప రాణి, తేజావత్ శ్రీరాములు, బానోత్ సేవ్యా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాసిరకంగా పాఠశాల ప్రహరీగోడ నిర్మాణాలు

- నాణ్యతలేని ఇసుక, కంకరతో నాణ్యతలేమి
- అధికారుల పర్యవేక్షణ లోపం

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యకు, వసతుల రూపకల్పనకు శ్రీకారం చుట్టిన విషయం అందరికీ తెలిసిందే. కాగా లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల ప్రహరీగోడ నిర్మాణంలో గుత్తేదారు నాసిరకంగా పనులు చేస్తున్నారని ఆత్మకమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్ ఆరోపించారు. లక్షల రూపాయలు నిధులు సమకూర్చుతూ పాఠశాలల్లో ప్రతీ ఒక్క పనిలో నాణ్యతకి పెద్దపీట వేయాలని, నాసిరకం నిరానమణాలు చేయడానికి ఎటువంటి ఆస్కారం లేకుండా సంబంధిత అధికారులు నిత్యం పర్యవేక్షణ



చేయాలిన ప్రతీ మీటింగ్‌లో జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులను హెచ్చరిస్తున్నారు. కానీ ఇందుకు విరుద్ధంగా చాతకొండ గ్రామంలో సుమారు 11 లక్షల రూపాయలు పై చిలుకు వ్యయంతో ప్రహరీగోడ మరమ్మతులు చేపట్టారు. నిర్మాణ పనులు పర్యవేక్షించాల్సిన సంబంధిత అధికారులు పనిచేస్తున్న ప్రదేశంలో లేకపోవడంతో వారి చిత్తశుద్దికి దర్శనం. ఇదే అదునుగా అసలు తలాతోక లేకుండా ప్రహరీగోడను వంకర టింకరగా మొదలు పెట్టారు. అదే కాక నాసిరకం ఇసుక, నాసిరకం కంకర, సిమెంట్ తక్కువతో నిర్మాణాలు చేవడుతున్నప్పటికీ వర్యవేక్షించాల్సిన అధికారులు మౌనం దాల్చి ఉండటం వెనుక ఆంతర్యం ఏమిటని శేషాద్రి వినోద్ ప్రశ్నిస్తున్నారు. గతంలో ఇదే చాతకొండ గ్రామ పంచాయతీలో పల్లె ప్రకృతి వనం ప్రహరీగోడ కూడా నాసిరకం నిర్మాణం చేయడం వల్ల కూలిపోయిన సంఘటన జరిగిన కూడా అధికారులు చీమకు కుట్టినట్లు లేకుండా మళ్లీ అధికారుల పర్యవేక్షణ లేకుండా నిర్మాణం చేపడుతున్న చూసి చూడకుండా అధికారులు ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారు.




## షార్ట్ సర్క్యూట్‌తో గడ్డివాము దగ్ధం

సుజాతనగర్, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:



మండలంలోని సీతంపేట బంజర గ్రామానికి చెందిన భూక్యా భద్రు అనే రైతుకు చెందిన గడ్డివాము మంగళవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కు గురై కాలిపోయింది. రైతు తన ఇంటి సమీపంలో గడ్డివాము ఏర్పాటు చేశాడు. అయితే గడ్డివాము పై నుంచి వెళ్తున్న విద్యుత్ తీగెలు తెగి వాముపై పడటంతో షార్ట్ సర్క్యూట్ అయింది. దీంతో మంటలు చెలరేగాయి. రైతు భద్రుతో పాటు స్థానికులు తమవంతు ప్రయత్నం చేసి మంటలను అదుపు చేశారు. అయిన ఆరకపోవడంతో ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను అదుపు చేశారు. స్థానిక ఎస్సై సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ప్రభుత్వం తనకు న్యాయం చేయాలని, రూ.20 వేలు నష్టం వాటిల్లిందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

## ధన్వంతరిలో సెబి సెమినార్

సుజాతనగర్, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:



మండలంలోని ధన్వంతరి ఫార్మసీ కళాశాలలో సెక్యూరిటీస్ ఎక్స్‌చెంజ్ బోర్డాఫ్ ఇండియా (సెబీ) సెమినార్‌ను రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ట్రైనర్ విష్ణుకుమార్ పాల్గొని విద్యార్థులకు పొదుపు, వాటాలలో పెట్టుబడి అలవాటును యువతలో పెంపొందించడానికి భారత ప్రభుత్వ నియంత్రణ సంస్థ అయిన సెబీ నిర్వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌లు రామకోటేశ్వరరావు, నాగరాజు, ఫ్యాకల్టీ శ్రీనివాస్, మౌనిక, జ్యోత్స్న, ప్రకాష్, మధుచరణ్, రాంమోహన్‌లు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ సిబ్బందికి పదవీ విరమణ సన్మానం

కొత్తగూడెం, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:
సింగరేణి కొత్తగూడెం కార్పోరేట్ సెక్యూరిటీ విభాగంలో పనిచేస్తున్న మహిళా సెక్యూరిటీ గార్డు జకియా భాను పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ హన్మంతరావు, ఎస్ఎస్ఓ జాకీర్ హుస్సేన్, ఎస్ఓటు చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ వేణుమాధవ్, టీబీజీకేఎస్ కార్పోరేట్ ఉపాధ్యక్షుడు సోమిరెడ్డిలు పాల్గొని ఆమెను శాలువ కప్పి సత్కరించి జ్ఞాపికలను అందించారు. ఈకార్యక్రమంలో కార్పోరేట్ సీనియర్, జూనియర్ సెక్యూరిటీ గార్డులు, జమేదార్లు పాల్గొన్నారు.



# అడవికి అంటుకుంటున్న మంటలు

**- అగ్నికి ఆహుతి అవుతున్న జామాయిల్ తోటలు**

**- రోధిస్తున్న మహిళారైతు**

*చంద్రుగొండ, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:*





ఓ ఆకతాయి వేసిన అగ్నికి అడవితో పాటు పట్టా భూములో జామాయిల్ తోటలు కాలిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... మండలంలోని తిప్పనపల్లి గ్రామ శివారు జాతీయ రహదారి వెంట రామవరం రేంజ్ బీట్‌లో నాచరల్ అడవిలో ఓ ఆకతాయి నిప్పు పెట్టడంతో సుమారు ఒక హెక్టార్ తో పాటు కార్పోరేషన్ ప్లాంటేషన్, పక్కనే ఆనుకొని ఉన్న పట్టా భూములలో జామాయిల్ తోటలు అగ్నికి ఆహుతి అయినట్లు రామవరం ఎఫ్ఆర్‌వో ఉమా తెలిపారు. అందులోనే భాగంగా తిప్పనపల్లి గ్రామానికి చెందిన తేజావత్‌భద్రమ్మ అనే మహిళా రైతుకు చెందిన నాలుగు ఎకరాల జామారి తోటకు మంటలు అంటుకొనగా రెండు ఎకరాలు పైగా కాలినట్లు భద్రమ్మ తెలిపారు. ఎండాకాలం మొదలవడంతో ఎండలు బాగా ఎక్కువగా ఉండటంతో అడవిలో మరియు జామారి తోటలలో చెట్లు ఆకులు రాలి ఎండిపోవడంతో తొందరగా మంటలు వ్యాపించినట్లు తెలుస్తుంది. అప్పటికే ఫైర్ స్టేషన్‌కు సమాచారం చేరడంతో ఎల్ఎఫ్ సైదులు, డీవోపీ కార్తిక్, శ్రీను, శ్రీకాంత్‌లు హుటాహుటిన ఘటన స్థలం చేరుకొనగా జామారి తోటకు వెళ్లేందుకు మార్గం సరిగా లేకపోవడంతో ఫైర్ ఇంజన్ రోడ్డుపైనే నిలిపి మంటలు ఆర్పేందుకు ఫైర్ సిబ్బంది ఫైర్ బీటింగ్‌తో మంటలను అదుపులోకి తెచ్చారు. వారితో పాటు భద్రమ్మ కుటుంబ సభ్యులు సహకారంతో పంట పొలాల్లో స్ప్రే చేసే పంపుల సహాయంతో మంటలను అదుపు చేశారు. బాధితురాలు భద్రమ్మ మాట్లాడుతూ... గత రెండు సంవత్సరాల క్రితం కూడా ఇదే విధంగా నాలుగు ఎకరాలు జామారి తోటను గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో పూర్తిగా కాలిపోయిందని, అప్పుడు నష్టపోయామని, మరలా ఇప్పుడు కూడా మరికొన్ని నెలల్లో జామారి కటింగ్ చేద్దామనుకుంటే ఇప్పుడు కూడా పక్కనే ఫారెస్టు అడవిలో పడ్డ అగ్నికి రెండు ఎకరాలకు పైగా జామాయిల్ ఆహుతి అయిందని కన్నీటి పర్యంతమైంది. ఒక పక్క భర్తను కోల్పోయి నాకున్న ఆధారం ఈ తోటేనని, ఈ భూమిలో జామాయిల్ వేసేందుకు చేసిన అప్పులు తీర్చుకునేందుకు ఉనన ఒక్కగానొక్క కొడుకు హైదరాబాద్‌లో ఇండ్ల వద్ద వాచ్‌మెన్‌గా పనులు చేస్తూ అప్పులు తీర్చుకుంటున్నాము. ఈ ఏడాది జామాయిల్ నరికి అప్పులు తీర్చుకొని కన్నకొడుకు కళ్లముందు ఉంటాడనుకుంటే ఇప్పుడు కూడా అగ్నికి జామాయిల్ కాలిపోయి మా కుటుంబం మరింత బజారున పడుతుందని బోరున విలపిస్తూ ప్రభుత్వమే ఆదుకోవాలని భద్రమ్మ కోరారు.

# సమాధానం చెప్పని సమావేశం ఎందుకు

**-అధికారుల గైర్హాజరు పట్ల ఎంపీపీ,ఎంపిడివో అసహనం..**

*మణుగూరు రూరల్,ఫిబ్రవరి,28 ప్రభాతవార్త:*




గత సమావేశాల్లో చెప్పిన సమస్యలను 3 నెలలు అయిన పరిష్కరించలేదని, కనీసం సమాధానం కూడా చెప్పనప్పుడు సమావేశాలకు ఎందుకు వస్తున్నారని ఎపీపీ కారం విజయకుమారి అసహనం వ్యక్తం చేశారు. మంగళవారం మణుగూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎపిపి.కారం విజయకుమారి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిపి.కారం విజయకుమారి మాట్లాడారు..మండల పరిధిలోని శ్రీశ్రీనగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రం ఎప్పుడు మూసే ఉంటుందని,చిన్నారులకు,గర్భిణీ స్త్రీలకు మంచి పౌష్టిక ఆహారం అందించాల్సిన అంగన్‌వాడీ కేంద్రం ప్రతిరోజు తాళం వేసి ఉంటుందని ఎంపిపి ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న నాలుగురు గర్భిణీలకు,చిన్నారులకు ఆహారం వండిపెట్టనప్పుడు వచ్చిన స్టాక్ ఏమి అవుతుందో చెప్పాలని అంగన్‌వాడి సూపర్‌వైజర్‌ను ప్రశ్నించారు. ప్రభుత్వ డబ్బులు వృధా చేస్తున్నారన్నారు. బుగ్గ గ్రామ సర్పంచ్ రామకృష్ణ మాట్లాడుతూ.. ఫారెస్ట్ అధికారుల నుండి 2014 నుంచి 2021 వరకు తమకు రావల్సిన తునికాకు బోనస్ ఇంత వరకు రాలేదన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం రైతులను ఆర్థికంగా ఆదుకోవడానికి ప్రవేశ పెట్టిన పిఎం కిసాన్ పథకం అధికారుల నిర్లక్ష్యం,రైతులకు అవగాహన కల్పించక పోవడంతో ఈ పథకం అర్హులైన రైతులకు అందడంలేదన్నారు.వ్యవసాయ అధికారులు గ్రామాలలో పర్యటించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులు మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు.

**సమావేశానికి గైర్హాజరైనా అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం..**

ప్రతి మూడు నెలలకొకసారి ప్రజా సమస్యలపై నిర్వహించే మండల సర్వసభ్య సమావేశానికి కొంతమంది అధికారులు డుమ్మా కొట్టడంతో ఎపిపి.ఎంపిడివో ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల అధికారులు సమావేశానికి హాజరు కాకుండా వారి సిబ్బందిని పంపించడం ఏమిటన్నారు. సమావేశానికి రాని అధికారులపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి.కేవిరావు,ఎంపిడివో వీరబాబు,ఎంపివో వల్లాటి వెంకటేశ్వరావు,ఎపిటిసి.పాయం ప్రమీల, సర్పంచ్‌లు,అధికారులు పాల్గొన్నారు.

# కంటివెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీపీ

*చుంచుపల్లి, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బదావత్ శాంతి అన్నారు. మండలంలోని రామాంజనేయకాలనీలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పేద, మధ్య తరగతి ప్రజల కోసం, కంటి సమస్యలు ఉన్న ప్రతీ ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని, ఏవైనా కంటి సమస్యలు ఉంటే వారికి ఉచితంగా మందులతో పాటు కంటి అద్దాలు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. కంటి సమస్యలు అధికంగా ఉండి ఆపరేషన్ అవసరం ఉన్న వారికి ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుం దన్నారు. ఎంపీడీవో రమేష్, కో ఆప్షన్ మెంబర్ ఆరిఫ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లింపుకు చర్యలు తీసుకోవాలి

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకే ఓసీ-2 నందు 2021లో జరిగిన డంపర్ బొలేరో ప్రమాదంలో మృతిచెందిన చిన్నవెంకన్న కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం స్థానిక జీఎం కార్యాలయంలో ఏరియా జీఎం దుర్గం రాంచందర్‌ను మృతుడి కుటుంబ సభ్యులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ నర్సిరెడ్డి, బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నాసర్ పాషా, ఆంగోత్ మంగీలాల్, సుజాత, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలి

**-బీజేపీ మహబూబాబాద్ పార్లమెంటు కన్వీనర్ ముస్కు శ్రీనివాసరెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28:*




రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపి గోల్కొండ మీద కాషాయి జెండా ఎగురవేయాలని బీజేపీ మహబూబాబాద్ పార్లమెంటు కన్వీనర్, ఐకార్ రీసర్చ్ బోర్డు మెంబర్ ముస్కు శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు పట్టణంలోని సుందరయ్యనగర్ గ్రామంలో ప్రజాగోస భాజాపా భరోసా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నిరుపేదలకు అందజేస్తుందన్నారు. రాష్ట్రంలో, కేంద్ర ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న పథకాలను రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డుకుంటుందన్నారు. రానున్నది రాష్ట్రంలో, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వమే అన్నారు. తొలుత ఆయన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలు, ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ పాలనతో పాటు బీజేపీ అధికారంలోకి వస్తే చేపట్టే కార్యక్రమాల గురించి వివరించారు. ప్రజలు రానున్న కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించి ఇంటికి పంపడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్, తమ్మిశెట్టి శ్రీనివాస్, కట్టా నారాయణమూర్తి, బీర రమేష్, లింగంపల్లి చైత్రిక దేవి, రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్యలో సైన్స్ ఎక్స్‌పో

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28:*

మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామం నందు శ్రీ చైతన్య పాఠశాలలో మంగళవారం సైన్స్ డే సందర్భంగా సైన్స్ ఎక్స్‌పో నిర్వహించారు. విద్యార్థులు రకరకాల ప్రాజెక్టులు తయారు చేసి ప్రదర్శించారు. మణుగూరు ఎంఈవో వీరస్వామి, ప్రముఖ వైద్యులు, గైనకాలజిస్ట్ డాక్టర్ సంఘమిత్ర, డాక్టర్ శివకుమార్‌లు హాజరై విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు పరిశీలించి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కో ఆర్డినేటర్ కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ సాయికృష్ణప్రసాద్, ఎం.నరేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



# కౌన్సిల్ ప్రత్యేక సమావేశం

## నగర మేయర్ పునుకొల్లు నీరజ

ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :



ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ అదికారులు 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ. 22172.10లక్షలతో బడ్జెట్ రూపొందించగా, సభ్యులు ఆమోదించారు. మంగళవారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో నగర మేయర్ పునుకొల్లు నీరజ అద్యక్షతన కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నిర్వహించి, బడ్జెట్ ఆమోదించారు. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, కమిషనర్ ఆదర్శ్ సురభిలు



హాజరైయ్యారు. మున్సిపల్ కార్పొరేషన్ అకౌంట్ అధికాఇర శివలింగం బడ్జెట్ పద్దును చదవగా, సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. కార్పొరేషన్ బడ్జెట్‌లో సొంత ఆదాయం రూ. 8056.10లక్షలుగా చూపారు. ఇందులో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తుల పన్నుల ద్వారా రూ. 3078.00లక్షలు, కిరాయిల ద్వారా రూ. 472.10లక్షలు, భవన నిర్మాణ అనుమతులు, ఎల్ఆర్ఎస్, ఇతర టౌన్‌ప్లానింగ్ సేవల ద్వారా రూ. 2942.00లక్షలు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, ఇతర శానిటేషన్ సేవల ద్వారా రూ. 260లక్షలు, త్రాగునీటి పన్నులు, ఇతర ఇంజనీరింగ్ సేవల ద్వారా రూ. 1193.00లక్షలు సొంత ఆదాయంగా వస్తాయని బడ్జెట్‌లో చూపారు. వేతనాలు, పీఎఫ్, ఈపీఎఫ్, కార్చాలయ నిర్వహణ, గ్రీన్ బడ్జెట్, విద్యుత్ చార్జీల రూపేణా రూ. 8056.10లక్షలు ఖర్చవుతాయని అంచనా వేశారు. నాన్‌ప్లాన్ గ్రాంట్ల కింద 15వ ఆర్థిక సంఘం, పట్టణ ప్రగతి, అమృత్ పథకం, లే అవుట్ క్రమబద్దీకరణ, ప్రత్యేక అభివృద్ధి నిధులు, ముఖ్యమంత్రి వాగ్దాన నిధులు ద్వారా రూ. 13382.00లక్షలు, ప్లాన్‌గ్రాంట్లలో ఎస్ఎఫ్‌సి, కార్పొరేషన్ అభివృద్ధి, స్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణ ద్వారా రూ. 80లక్షలు వస్తాయని అంచనాలు వేశారు. తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి నిధులు, స్పెషల్ డెవలప్‌మెంట్ నిధులు, ఎంపీ ల్యాడ్స్ నిధులు, ఇతర రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్ల ద్వారా రూ. 92.00లక్షలు వస్తాయని చూపారు. మొత్తం బడ్జెట్‌లో జీతాలు, కరెంట్ బిల్లులు, పాలన నిర్వహణ ఖర్చులు పోయిన తర్వాత మిగిలిన బడ్జెట్‌లో 173శాతం విలీన గ్రామాల అభివృద్ధికి రూ. 586.55లక్షలు కేటాయించారు. అవుట్ సోర్సింగ్ సిబ్బంది వేతనాలకు రూ. 2801.34లక్షలు, ప్రజారోగ్యం, పారిశుద్ధ్య నిర్వహణకు రూ. 821.00లక్షలు విద్యుత్ చార్జీల కొరకు రూ. 641.00లక్షలు, రుణాల చెల్లింపుకు రూ. 126.00లక్షలు, గ్రీన్ బడ్జెట్ కొరకు రూ. 805.61లక్షలు, ఇంజనీరింగన విభాగ వ్యయం క్రింద రూ. 491.00లక్షలు, సాధారణ పరిపాలన వ్యయం క్రింద రూ. 502.50లక్షలు, పట్టణ ప్రణాళిక విభాగ వ్యయం క్రింద 108.00లక్షలు, ప్రజా సౌకర్యాలకు రూ. 30.000లక్షలుగా చూపించారు. సొంత ఆదాయంలో ఖర్చులు ఫోను మిగిలిన రూ. 292.14లోలు మిగులు బడ్జెట్‌గా చూసారు. వీటితో డివిజన్లలో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ.... గతంలో ఎన్నడూ లేని విధంగా సవివరంగా బడ్జెట్ రూపకల్పన చేశారన్నారు. గతంలో ఆదాయ, భవిష్యత్తు ఆదాయం బడ్జెట్‌లో వివరించాలన్నారు. 2014సంవత్సరం తర్వాత, కార్పొరేషన్‌గా అవతరించిన తర్వాత ఖమ్మం అభివృద్ధిలో రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. ప్రజాప్రతినిదులు, అధికారుల సమిష్టి కృషితో ఈ అభివృద్ధి జరిగిందన్నారు. ఖమ్మంను స్వంత ఇల్లులా భావించాలని ఆయన తెలిపారు. ఒకప్పుడు మురికికూపంగా ఉన్న 3వ పట్టణ ప్రాంతం, ఇప్పుడు గోళ్ళపాడు ఆధునీకరణ పనులతో సుందరంగా తయారైందన్నారు. అభివృదిదన ఔకర్యాల కల్పనతో ప్రాంత విలువ పెరిగిందన్నారు. ఆదాయ వనరుల పెంపుకు చర్యలు చేపట్టాలన్నారు. అందరం టీమ్‌లాగా కలిసి పనిచేయాలని ఎమ్మెల్సీ అన్నారు. జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ.... వచ్చే ఆర్థిక సంవత్సరం రాబడి, ఖర్చుల గురించి వివరించగా ఉన్నట్లు తెలిపారు. రి అసైన్‌మెంట్ చేయని ఆస్తులను భువన యాప్ ద్వారా అస్సెస్ చేయాలన్నారు. ట్రేడ్ లైసెన్సుల విషయంలో చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. లే అవుట్ అనుమతులతో ఆదాయం పెరిగిందన్నారు. రహదారుల ఆక్రమణ చేస్తున్న వీధి వ్యాపారులను స్ట్రీట్ వెండర్ జోన్లకు తరలించాలన్నారు. జీవో 58,59లపై కార్పొరేటర్లు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ... నగర సమగ్రాభివృద్ధికి బడ్జెట్ దోహదపడుతుందన్నారు. ప్రజాప్రతినిధుల సహకారంతో నిరంతరం నగరాభివృద్ధి కోసం శ్రమిస్తున్నామన్నారు. అన్ని డివిజన్లను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురబి మాట్లాడుతూ.... బడ్జెట్ అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. బడ్జెట్‌కు ఆమోదం తెలిపినందుకు ధన్యవాదాలు తెలిపారు. బడ్జెట్ అమలుకు సహకరించాలని కమీషనర్ కోరారు. ఈ బడ్జెట్ సమావేశంలో నగర కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం

ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :



ఈరోజు ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 28వ డివిజన్ ప్రకాష్ నగర్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ బుహత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి పేదవాడికి కంటి చూపు అందించాలని ఉద్దేశంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారు. రీడింగ్, సైట్ గ్లాసెసవ్ అందించడం జరుగుతుందన్నారు. కావున ప్రభుత్వం రెండో విడతగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, ఉప మేయర్ ఫాతిమా జోహార్ ముక్తార్, స్థానిక కార్పొరేటర్ గజ్జల లక్ష్మీ వెంకన్న, డిఆర్ ప్రభందా, సూపెర్వైర్ వేణుగోపాల్, స్పెషల్ ఆఫీసర్ లోకేష్, నాయకులు కొప్పెర నరసింహారావు, దడల రఘు, పత్తికొండ శ్రీనివాస్, బాసెట్టి ఫణి కృష్ణ, సుంకర సతీష్, బాసిపోగు వెంకటేశ్వర్లు, కొల్లి ఉమా మహేష్, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబురాజేంద్రప్రసాద్ 60వ వర్ధంతి

ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో మాజీ రాష్ట్రపతి డా॥ బాబురాజేంద్రప్రసాద్ 60వ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెష్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ.... 1950 నుండి 1962 వరకు దేశ మొట్టమొదటి రాష్ట్రపతిగా నిస్వార్ధ సేవలు అందించారని అన్నారు. ఉప్పుసత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని జైలు శిక్ష అనుభవించారని గుర్తు చేశారు. అంతే కాకుండా ఆహారం వ్యవసాయ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించి, గొప్ప పేరు ప్రఖ్యాతులు సాధించుకున్నారని అన్నారు. దేశంలో విద్యాభివృద్ధికి అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకి సలహాలు ఇచ్చే వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, జిల్లా మైనార్టీ నాయకులు సయ్యద్ హుస్సేన్, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు గజ్జెల్లి వెంకన్న, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు తూములూరి లక్ష్మీనర్సింహారావు, బానోత్ రాజు, మద్ది వీరారెడ్డి, గడ్డం వెంకటయ్య, నగర బీసీ సెల్ అధ్యక్షుడు బానాల లక్ష్మణ్, నగర్ మైనార్టీ అధ్యక్షులు షేక్ అబ్బాస్ బేగ్, నగర కాంగ్రెష్ నాయకులు శంకర్‌నాయక్, భీమారెడ్డి రమేష్, గౌస్, రియాజ్, కళ్యాణ్, ముజాహిద్దీన్, నాగటి చంద్రం, కందుకూరి వెంకటనారాయణ, కొట్టేమయుక్కల నాగేశ్వరరావు, గోపినాయక్, యాసబోయిన శ్రీశైలం, చలపతి, తతదితర నాయకులు పాల్గొన్నారు.



# మాంసం వ్యర్థాలు రోడ్డుపై వేస్తే రూ.10వేలు జరిమానా

## -మణుగూరు మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28:

మణుగూరు పట్టణంలోని చికెన్, మటన్ షాపుల యాజమానులు మాంసపు వ్యర్థాలు షాపుల ముందు, రోడ్డుపై వేస్తే రూ.10 వేలు జరిమానా విధిస్తామని మణుగూరు మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ అన్నారు. ఆయన మంగళవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మాంసపు వ్యర్థాలు చికెన్, మటన్ షాపుల ముందు వేయడం వల్ల కుక్కలు విపరీతంగా పెరిగిపోతున్నాయన్నారు. ప్రత్యేక వాహనం ద్వారా మాంసపు వ్యర్థాలు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఫాస్ట్‌పుడ్ సెంటర్లు, రెస్టారెంట్లు, తోపుడు బండ్ల యాజమానులు వ్యర్థాలు రోడ్లపై వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు వృథా అహార పదార్థాలను రోడ్లపై వేయకుండా చెత్త వాహనాలను ఉపయోగించుకోవాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో సుమారు 500 శునకాలను గుర్తించామని, వాటిని కొత్తగూడెం ఏబీసీ సెంటర్‌కు తరలించి చికిత్స అనంతరం సురక్షిత ప్రాంతాల్లో వదిలేస్తామన్నారు. మున్సిపాలిటీ ప్రజలకు వేసవిలో మంచి నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గోదావరి ఇంటేక్‌వెల్ వద్ద నీటి మట్టం తగ్గిపోయిందని తద్వారా మంచి నీటి సరఫరా సమస్య తలెత్తిందన్నారు. మంచి నీటి సమస్య పరిష్కరించేందుకు పర్ణశాల వైపు నుండి చినరావిగూడెం ఇంటేక్‌వెల్ వైపుకు గోదావరి నీటి పాయను మళ్లీంచేందుకు ప్రణాళిక సిద్ధం చేసి జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ నాగరాజు, ఏఈ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో 16,22 వార్డుల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

కొత్తగూడెం మున్సిపాలిటీ, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:

సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గ రూపురేఖలు మారుస్తానని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 16, 22 వార్డుల్లో రూ.50 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, మున్సిపల్ కమిషనర్ రఘు, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, ఉర్దూఘర్ కమిటీ చైర్మన్ అన్వర్‌పాషా, కౌన్సిలర్లు జయంతి మసూద్, కోలాపురి ధర్మరాజు, రుక్మాంగదర్ బండారి, మాచర్ల రాజకుమారి, బీఆర్ఎస్ నాయకులు ఎంఏ రజాక్, మసూద్, రావి రాంబాబు, యూసుఫ్, 22వ వార్డు యాకూబ్, జానీ, వాణిరెడ్డి, గాయత్రి, నక్క సృజన, కర్రి అపర్ణ, కృపావేణి, మాచర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.






# తల్లిదండ్రులు పిల్లల్ని చదువుల్లో ప్రోత్సహించాలి

**-మణుగూరు ఏరియా జీఎం డి.రాంచందర్**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28:

తల్లిదండ్రులు పిల్లలను చదువుల్లో ఎంత ప్రోత్సహిస్తే అంత పట్టుదలతో ఉన్నత శిఖరాలు అధిరోహించగలరని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం డి.రాంచదర్ అన్నారు. ఆయన మంగళవారం స్థానిక జీఎం కార్యాలయంలో పీకే ఓసీ-4లో వెల్డర్‌గా విధులు నిర్వహిస్తున్న గజ్జల రాజు కుమారుడు కిరణ్‌కుమార్‌కు పైచదువుల నిమిత్తం ప్రోత్సాహక పురస్కారం ఒక లక్ష రూపాయల నగదు చెక్కు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ యాజమాన్యం సింగరేణి ఉద్యోగుల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తుందన్నారు.



సింగరేణి ఉద్యోగుల కుమారుల ప్రతిభకు ప్రోత్సాహక పురస్కారం యాజమాన్యం అందజేస్తుందన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకుని తల్లిదండ్రులకు, సంస్థకు పేరు తీసుకురావాలన్నారు. ఏరియా డీజీఎం (పర్సనల్) సలగల రమేష్, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, టీబీజీకేఎస్ వైస్ ప్రసిడెంట్ వి.ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## సత్యవతికి పదవీ విరమణ సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని సర్వే విభాగంలో ఆఫీస్ అటెండెంట్‌గా విధులు నిర్వహించిన ఎం.సత్యవతి మంగళవారం పదవీ విరమణ పొందిన సందర్భంగా స్థానిక జీఎం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. మణుగూరు ఏరియా జీఎం దుర్గం రాంచందర్ చేతుల మీదుగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ ఎం.నర్సిరెడ్డి, డీజీఎం( పర్సనల్ ) సలగల రమేష్, సర్వే అధికారి శ్రీనివాస్, పర్యావరణ అధికారి జె.శ్రీనివాస్, ఫైనాన్స్ మేనేజర్ అనురాధ, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, అకౌంట్స్ ఆఫీసర్ సంధ్యారాణి, రాంబాబు, చంద్రు, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపంచముఖ వేద గాయత్రీ మాత ఆలయంలో బ్రహోత్సవాలు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28:



మండలంలోని గుట్ట మల్లారం గ్రామంలో శ్రీ పంచముఖ వేద గాయత్రీ మాత ఆలయం నందు 15వ వార్షిక బ్రహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మంగళవారం శ్రీ పార్వతీ పరమేశ్వరుల శాంతి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మ కర్త అక్కినేపల్లి వసంతాచార్యులు, అర్చకులు అక్కినేపల్లి ప్రదీప్‌శాస్త్రీ, చిట్టిమల్ల సాయికుమార్, అక్కినేపల్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన జడ్పీటీసీ

పినపాక ప్రభాతవార్త:



మండల పరిధిలోని టి.కొత్తగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని జడ్పిటిసి దాట్ల సుభద్ర దేవి వాసుబాబు మంగళవారం ప్రారంభించారు. అనంతరం జడ్పీటీసీ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఎన్నో సంక్షేమ పథకాలు చేపడుతున్నారని, అందులో భాగంగా రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికి నిపుణుల వైద్య బృందాలతో ప్రజల వద్దకే వెళ్లి నేత్ర పరీక్షలు జరిపి అవసరమైన వారికి కళ్ళజోళ్ళను సైతం ఉచితంగా పంపిణీ చేశారని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఇనుకుర్తి నాగలక్ష్మి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వైస ఎంపీపీ దాట్ల వాసుబాబు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తొండపు నరేష్‌రెడ్డి, పాడి ఈశ్వర్ రెడ్డి, ఇనుకుర్తి సాంబశివరావు, నేత్ర వైద్యులు, సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శి అనూష తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ప్రభుత్వ విఫ్ రేగా

**-మారుమూల గ్రామాలకు బిటి, సిసి రోడ్లు మంజూరు**

**-పినపాక రూపురేఖలు మార్చిన విఫ్ రేగా**

పినపాక ప్రభాతవార్త:

పినపాక నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు అని మండల బిఆరెస్ పార్టీ అధ్యక్షుడు పగడాల సతీస్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారం ఎక్స్‌రోడ్‌లో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో మండల అధ్యక్షుడు సతీష్‌రెడ్డి మాట్లాడుతూ.. మండల పరిధిలోని గ్రామాల ప్రజల భవిష్యత్‌లో రోడ్డు మార్గం లేక ఇబ్బందులు పడకుండా శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వ విఫ్, స్థానిక శాసనస్యుల రేగా కాంతారావుకు సీఎం కేసీఆర్‌తో ఉన్న సాన్నిహిత్యంతో ముఖ్యమంత్రి ప్రత్యేక నిధులను మంజూరు చేయించారని ఆయన అన్నారు. అంతేకాకుండా నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులను సైతం మంజూరు చేయించి నియోజకవర్గం అభివృద్ధి కోసం



అహర్నిశలు ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు కృషి చేస్తున్నారని అన్నారు. మండలానికి సంబంధించి మండల కేంద్రమైన పినపాక నుంచి మరేడుగూడెం వరకు రూ.53లక్షలతో సిసి రోడ్డు, ఐలాపురం నుంచి కరకగూడెం మండలం చిరుమల్ల గ్రామానికి వెళ్లి లింకు రహదారికి రూ.1,42లక్షలు, బిటి రోడ్డు అడవిరామరం నుంచి కృష్ణపురం వరకు రూ.1,06లక్షల బిటి రోడ్డు, పాండురంగాపురం నుంచి సింగిరెడ్డిపల్లి వరకు రూ.2,20లక్షలతో బిటి రోడ్లకు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ పనులకు సంబంధించి టెండరలన ప్రక్రియను ఇప్పటికే మొదలు పెట్టినట్లు తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారం గ్రామా పంచాయతీకి ఒక్కొక్క సిసి రోడ్డు 5లక్షలు విలువ చేసే 10 సీసీ రోడ్లు, జానంపేట గ్రామపంచాయతీ సంబంధించి 4 సీసీ రోడ్లు, చెగార్శల గ్రామ పంచాయతీకి సంబంధించి 2 సిసి రోడ్లు, దుగినేపల్లి గ్రామపంచాయతీకి సంధించి 3 సీసీ రోడులన, టీ.కొత్తగూడెం గ్రామపంచాయతీ సంబందించి 4 సీసీ రోడ్లు, అమరారం గ్రామపంచాయికి సంబంధించి 1 సిసి రోడ్డు సింగిరెడ్డిపల్లి గ్రామా పంచాయతీకి సంబందించి 4 సీసీ రోడ్లు మొత్తం రూ.2కోట్ల 20 లక్షల పులకు మంజూరు అయినట్లు తెలిపారు. వీటికి సంంధించిన పనులు మార్చి నెల ఆఖరు వరకు పూర్తి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. సర్పంచులు మొగిలిపల్లి నరసింహారావు, ఎంపీటీసీలు కాయం శేఖర్, ఆత్మకమిటీ చైర్మన్ పానుగోటి భద్రయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దొడ్డ శ్రీనివాస్‌రెడ్డి, పిఏసిఎస్ అధ్యక్ష ఉపాధ్యక్షులు రవిశేఖర్ వర్మ, బత్తుల వెంకటరెడ్డి, డైరెక్టర్లు కొండేరు రాము, పార్టీ సీనియర్ నాయకులు దాట్ల వాసూబు, ఎగ్గడి శ్రీరామ్, ఉపసర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు కొండేరు నాగభూషణం, టిఆర్ఎస్ పార్టీకి చెందిన పలు విభాగాల సభ్యులు మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొత్తులు ఉన్నా లేకున్నా పినపాకలో పోటీ చేస్తాం

**-ప్రతి గ్రామంలో బూత్ కమిటీలు వేయాలి**

**-సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యచారి**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28:

పొత్తులు ఉన్నా లేకున్నా పినపాక నియోజకవర్గంలో సీపీఐ ఒంటరిగానైనా పోటీ చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యచారి అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు సీపీఐ పార్టీ కార్యాలయంలో మండల, పట్టణ కౌన్సిల్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామంలో కార్యకర్తలు బూత్ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. పినపాక నియోజకవర్గ అభివృద్ధికి సీపీఐ పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ ఎంతో కృషి చేశారన్నారు. ప్రజలకు సీపీఐ పట్ల విశ్వాసం, నమ్మకంతోపాటు మంచి ఆధరణ ఉందన్నారు. కొంత మంది నాయకులు మణుగూరు మండలంలో భూ దందాలు చేస్తూ ప్రజలను వేధిస్తూ అమాయక ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. రోజు రోజుకు వీరి ఆగడాలు మితిమీరిపోతున్నాయని వారికి సీపీఐ పార్టీ ద్వారా తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. ప్రభుత్వం నుంచి వస్తున్న నిధులతో మండలంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి జరిగేలా ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలన్నారు. కేవలం



అధికార పార్టీ వారు చెప్పిన దగ్గరే అభివృద్ధి చేయడం సరైంది కాదన్నారు. మండల, పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఇష్టాను సారంగా పనులు జరుగుతున్నాయని, దృష్టి సారించకపోతే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. ఈ నెల 3 నుండి మండల, మున్సిపాలిటీలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డిపుల్లారెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, ఆర్.లక్ష్మీనారాయణ, జంగం మోహన్‌రావు, సొందె కుటుంబరావు, సర్వర్, అక్కి నర్సింహారావు, తోట రమేష్, రాజబాబు, దశరథం, నాయుడు, బిక్షం పాల్గొన్నారు.

# కొమరారం, బోడు కేంద్రాలుగా మండలాలు ఏర్పాటు చేయాలి : మధు



*ఇల్లెందు, ప్రభాతవార్త :*
కొమరారం, బోడు కేంద్రాలుగా మండలాలు, ఇల్లెందును రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు డిమాండ్ చేశారు. మంగళవారం ఇల్లెందులో ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో కొమరారం, బోడు ప్రాంతాలు వెనుకబడిన ప్రాంతాలని, నూటికి నూరు శాతం షెడ్యూల్ ఏరియాలో ఉన్నాయని, 80 శాతం మంది ప్రజలు ఆదివాసీ గిరిజనులేనని, ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడినటువంటి ప్రాంతాలని వీటిని ప్రభుత్వం మండలాలుగా గుర్తించక పోవడం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి అర్హతలు లేకున్నా రాష్ట్రంలో కొన్నింటిన మండలాలుగా గుర్తించారని, కానీ అన్ని అర్హతలున్న కొమరారం, బోడులను ఎందు మండలాలుగా గుర్తించడం లేదని ప్రశ్నించారు. ప్రస్తుత మండల కేంద్రాలకు 25 కిలోమీటర్ల దూరంలో ఉన ఆనయని, ఇక్కడికి రావడానికి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకొని బోడు, కొమరారంలను మండలాలుగా ఏర్పాటు చేస్తూ ఇల్లెందును రెవిన్యూ డివిజన్‌గా గుర్తించాలని డిమాండ్ చేశారు. నూతన మండలాల సాధనకై అన్ని వర్గాల ప్రజలను, అఖిల పక్షాలను కలుపుకొని మార్చి 4న మర్రిగూడెం నుంచి పాదయాత్ర చేపడుతున్నట్లు ఆయన వెళ్లడించారు. ఈ పాదయాత్ర ప్రారంభోత్సవానికి జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య హాజరవుతారని తెలిపారు. మార్చి 7న కొమరారంలో జరిగే బహిరంగ సభకు టీజేస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్, సీఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్కతో పాటు వివిధ పార్టీల నాయకులు పాల్గొంటారని వివరించారు. బోడులో మార్చి 6న పోలారం, పోచారం, మాణిక్యారం, క్యాంపు రొంపేడు, రామచంద్రునిపేట, సంపత్‌నగర్ గ్రామలలో జరిగే మినీ సభలను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సమావేశంలో న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, కార్యదర్శి పొడుగు నర్సింహారావు, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి, కొమరారం మండల సాధన కమిటీ కన్వీనర్ వి.మోతీలాల్, బోడు మండల సాధన కమిటీ కన్వీనర్ ఎట్టి నర్సింహారావు, సర్పంచులు శ్రీను, సంతు, ఎంపీటీసీ పాపమ్మ, నాయకులు మూడు మాలు, జోగ కృష్ణ, లక్ష్మ, హజ్య, రవి, బహుసింగ్‌లు పాల్గొన్నారు

# సింగరేణి పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం



*ఇల్లెందు, ప్రభాతవార్త :*
సింగరేణి ఇల్లెందు ఏరియాలో ఆజాదికా అమృత్ మహోత్సవ్ 104వ వారం కార్యక్రమంలో భాగంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం అనే అంశంపై పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయుడు తిప్పర్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆధునిక భారతీయ విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధన ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన వ్యక్తులలో సర్ సీవీ రామన్ అగ్రగన్యుడని కొనియాడారు. వైజ్ఞానిక ఆవిష్కరణలో భారతీయులకు నోబెల్ రావడం గగనం. అలాంటిది సర్ సీవీ రామన్ ఆ ఘనతను సాధించి సరికొత్త చరిత్రను లిఖించారని కొనియాడారు. విజ్ఞాన శాస్త్రంలో నోబెల్ అందుకున్న మొట్టమొదటి ఏకైక ఆశవాసిగాను ఇప్పటికీ ఆ రికార్డు చెక్కు చెదరలేదని అన్నారు. పరిశోధనల కోసం భారతీయులు విదేశాలకు వెళ్లడమేంటని, విదేశీయులే పరిశోధనల కోసం ఇక్కడికి రావాలని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి సర్ సీవీ రామన్ అని కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పీవీ నరసమ్మ, బి.శ్రీనివాసరావు, బి.మేరి, ఎం.విష్ణుప్రియ, డి.సీతామహాలక్ష్మి, బి.రవీందర్, జి.ధనలక్ష్మి, టి.ఉష, పి.శ్రీధర్ పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు సన్మానం





*ఇల్లెందు, ప్రభాతవార్త :*
సింగరేణి ఇల్లెందు ఏరియాలో ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులను మంగళవారం జీఎం ఎం.షాలేమురాజు సన్మానించారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ చేసిన నందిగామ శ్రీనివాసరావు, కనకవల్లి గురించి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సింగరేణి సంస్థలో వివిధ హోదాల్లో సుదీర్ఘ సేవలందించి తోటి అధికారుల, ఉద్యోగుల మన్ననలు పొందారని, తమకు కేటాయించిన పనులను ఎంతో చిత్తశుద్ధితో, నిజాయితీతో నిర్వహించారని, తమ శేష జీవితం కూడా ఆయురారోగ్యాలతో ఉండాలని, తమ సేవల గురించి కొనియాడారు. తదుపరి వారిద్దరిని శాలువాలు, పూలమాలలతో జ్ఞాపికను బహూకరించి సన్మానించారు. కార్యక్రమంలో ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, అధికారుల సంఘం అధ్యక్షుడు పంజాల శ్రీనివాసు, ఎజీఎం ఇఅండ్ఎం జి.ప్రభాకరరావు, ఏజీఎం ఐఈ గిరిధరరావు, డీజీఎం ఫైనాన్స్ రామచంద్ర, ఏరియా సర్వే అధికారి బాలాజినాయుడు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు సాయిస్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ప్రభుత్వ విప్ రేగా



*గుండాల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :*
దేశంలో ఎక్కడాలేని విధంగా అభివృద్ధి, సంక్షేమపథకాలతో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని పినపాక ఎంఎల్ఏ, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. మండలంలో మంగళవారం పర్యటించి పలు అభవృద్ధిపనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో నిరుపేదలకు సొంతింటి కలను నెరవేర్చడమే సిఎం కేసీఆర్ లక్ష్యమని అన్నారు. మండలంలో నిర్మించిన రెండు పడకగదుల ఇళ్ళను లబ్దిదారులకు అందజేసారు. తెలంగాణా రాష్ట్రంలో ప్రతిపల్లె పచ్చదనం, పరిశుభ్రతతో పాటు స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తూ రైతులకు అండగా ఉంటూ ప్రజా సంక్షేమంకోసం నిరంతరం పనిచేస్తున్న గొప్ప ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. 50 లక్షల వ్యయంతో సాయనపల్లి, జగ్గాయిగూడెం, ముత్తాపురం, కాచనపల్లి గ్రామాల్లో సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. దామరతోగు నుంచి ఎస్‌సి కాలనీకి 80 లక్షల వ్యయంతో రోడ్డు, ముత్తాపురం-దొంగతోగు మధ్య కిన్నెరసానిపై 8.50 లక్షల వ్యయంతో బ్రిడ్జి నిర్మాణంకై శంకుస్థాపనలు చేసారు. కళ్యాణలక్ష్మి, శాదీముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముక్తి సత్యం, సర్పంచ్ సీతారాములు, ఆర్అండ్‌బీ ఈఈ బీమ్లా, డిఈ వెంకటేశ్వర్లు, పీఆర్ డిఈ సైదుల్‌రెడ్డి, మోతీలాల్, తాసీల్‌దార్ నాగదివ్య, ఎంపిడివో సత్యనారాయణ టేకులపల్లి సిఐ ఇంద్రసే నారెడ్డి, ఎస్ఐ రాజశేఖర్, పాల్గొన్నారు.

## కాలనీకి మౌలిక సదుపాయాలను కల్పించండి

*కామేపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:*
సాతానిగూడెం డబుల్ బెడ్ రూం కాలనీకి విద్యుత్, తాగునీటి సదుపాయం కల్పించాలని మంగళవారం డబుల్ బెడ్ రూం లబ్దిదారులు డిమాండ్ చేశారు. ఇండ్ల కేటాయింపు ప్రక్రియ పూర్తి అయినప్పటికి ఆయా సదుపాయాలు లేక గృహ ప్రవేశాలకు నోచుకోవడం లేదని వాపోయారు. ఆయాసదుపాయాలు కల్పించి గృహప్రవేశాలు జరిగేందుకు సహకరించాలని కోరారు.

# ఇల్లెందు వార్త



## పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి



*టేకులపల్లి, ప్రభాతవార్త:*
మండలంలోని వజ్జోనిగూడెం గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి కొరస అభిమన్యుడు రైతుల పోడు భూముల పంటలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 20మంది రైతుల పోడు భూముల పంటల వివరాలను క్రాస్ బుకింగ్ యాప్‌లో కాప్చర్ చేయడం జరిగింది. ఈ క్రాస్ బుకింగ్ వారానికి రెండు గ్రామాలు 40మంది రైతుల పంటలు పరిశీలించి యాప్‌లో అప్‌లోడ్ చేసే పక్రియలో భాగంగానే పరిశీలించారు. వారి వెంట టెక్నికల్ ఏఓ బి. సాయినారాయణ, ఎంఏవో ఎన్ అన్నపూర్ణ, ఏఈవో ఎస్‌కె. రెహన, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిపై వేదింపులకు పాల్పడిన సీనియర్స్‌పై చర్యలు తీసుకోవాలి

*టేకులపల్లి,ప్రభాతవార్త:*
కాకతీయన మెడికల్ కాలేజిలో పీజి చదువుతున్న ధరావత్ ప్రీతి గిరిజన విద్యార్థినిపై వేధింపులకు పాల్పడిన సీనియర్ పై చర్యలు తీసుకోవాలని తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుగులోత్ రాంచందర్‌నాయక్ ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రీతి మృతికి కారకుడైన సైఫ్‌ను వెంటనే అరెస్టు చేసి శిక్షించి ప్రీతి కుటుంబానికి ఉద్యోగము, కోటి రూపాయల నష్ట పరిహారము ఎక్స్ గ్రెసియా ఇచ్చి అదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మెడికల్ విద్యార్థిని ప్రీతి ఆత్మహత్యపై విచారణ జరపాలి

*టేకులపల్లి,ప్రభాతవార్త:*
మెడికల్ విద్యార్థిని ప్రీతి ఆత్మహత్యపై విచారణ జరపాలని పివోడబ్ల్యుయు జిల్లా కార్యదర్శి శారధ ప్రభుత్వంను డిమాండ్ చేశారు. మంగళవారం టేకులపల్లిలోని ఇంటిక లక్ష్మి అద్యక్షతన జరిగిన జిల్లా కమిటి సమావేశంలో మాట్లాడారు. మెడికల్ విద్యార్థిని ప్రీతి వేధింపులకు గురిచేయడం వలన ఆత్మహత్యకు పాల్పడిందని, కాలేజి యాజమాన్యం స్పందించి చర్యలు తీసుకుని ఉంటే ప్రీతి సజీవంగా ఉండేదని, ప్రిన్సిపాల్, హెచ్‌వోడి ఇతర శాఖలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రీతి మృతిపై హైకోర్టు సిట్టింగు జడ్జితో విచారణ జరపాలని, ఆత్మహత్యకు కారకుడని భావిస్తున్న సీనియర్ విద్యార్థి సైఫ్‌పై హత్యానేరం కింత అరెసుట చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రగతిశీల మహిళ సంఘం పివోడబ్ల్యు జిల్లా గౌరవ అధ్యక్షులు నోముల కళావతి, అద్యక్ష,కార్యదర్శులు ఇంటిక లక్ష్మి,భయ్యా శారధ, సహాయ కార్యదర్శి మోకాళ్ల సుగుణ, నాయకులు చింత లాలమ్మ, రెళ్ల నాగలక్ష్మి, సున్నం సుగుణ, మడవి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలం కోసం పాదయాత్ర



*ఇల్లెందు, ప్రభాతవార్త :*
ఇల్లెందును రెవిన్యూ డివిజన్‌గా, కొమరారంను మండలంగా ఏర్పాటు చేయాలని కోరుతూ గత 28 రోజులుగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలను చివరకు పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. కొమరారం నుంచి ఇల్లెందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు మంగళవారం ప్రజాపంథా పాదయాత్ర నిర్వహించింది. గత 28 రోజులుగా వివిధ వర్గాల ప్రజలు మద్దతుతో పాటు, వివిధ పార్టీలు కూడా సంఘీభావం తెలిపారు. పాదయాత్రలో పలువురు నాయకులతో పాటు, ప్రజాసంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు మద్దతిచ్చారు.

## ప్రతీ ఉద్యోగికి అండగా తెలంగాణ ప్రభుత్వం:ఎమ్మెల్యే

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ ఒక్క ఉద్యోగికి, రిటైర్డ్ అయిన ఉద్యోగులకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం పెన్షనర్స్‌డే సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మెచ్చా హాజరై మాట్లాడారు. రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వం తరపున మాట్లాడి ఎమ్మెల్యే గ్రాంట్ నుండి రూ.5లక్షలు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా ప్రభుత్వం తరపున రిటైర్డ్ ఉద్యోగులకు ఎటువంటి సహాయం కావాలన్నా తాను ముందుంటానని అన్నారు. అనంతరం ఎమ్మెల్యేను విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి,



జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, బిఆర్ఎస్ నాయకులు బండి పుల్లారావు, మందపాటి రాజమోహన్‌రెడ్డి, సత్యవరపు సంపూర్ణ, యుఎస్ ప్రకాష్‌రావు, మోహన్, విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




## భారతదేశ ఖ్యాతిని నలుదిశలా చాటిన గొప్ప శాస్త్ర వేత్త సర్ సివి రామన్

సత్తుపల్లి,ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త): ఎందరో శాస్త్ర వేత్తల కృషి ఫలితమే నేడు విజ్ఞానశాస్త్రం అభివృద్ధి చెంది ఎన్నో అద్భుతాలను అందించిందని, భారత దేశ ఖ్యాతిని నలు దిశలా చాటి చెప్పిన శాస్త్ర వేత్త సర్ సివి రామన్ అని ఆయన సేవలను కొని యాడారు. మంగళవారం సత్తుపల్లిలోని కెపిఆర్ గౌతమ్ స్కూల్‌లో సైన్స్ ఫెయిర్ విజ్ఞాన ప్రదర్శనలకు ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై సైన్స్ ఫెయిర్‌ను కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్ సివి రామన్ అపారమైన ఎఫెక్ట్‌ను కనుగొకన్న రోజు ఫిబ్రవరి 28 అని ఈ



తేదీని సైన్స్ దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుంది అన్నారు. పాఠశాలలో యు కెజి నుంచి తొమ్మిదవ తరగతివరకు చదువుతున్న విద్యార్థులు వైజ్ఞానిక శాస్త్రంలో ఆవిష్కరణలను ప్రాజెక్టులుగా తయారు చేసిన ప్రాజెక్టు దగ్గరికి ఎమ్మెల్యే సండ్ర వెళ్లి చిన్నారులతో ముచ్చటించి సంతోషించారు. సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న వ్యక్తిగత నైపుణ్యాన్ని వెలికితీసేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు,మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ చైర్మన్ ఎనన. హరికృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, పాఠశాల నిర్వాహకులు ఎం. ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎంపి పార్థసారథిరెడ్డి సౌజన్యంతో విద్యార్థులకు ఉచిత ఇంజనీరింగ్ విద్య

### 5వ తేదీన హెట్రో వారి ఆధ్వర్యంలో ఎలిజిబిలిటి టెస్ట్

సత్తుపల్లి,ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త): ప్రముఖ పారిశ్రామిక వేత్త, విద్యాధికులు, హెటిరో ఫార్మాసూటికల్ కంపెనీ అధినేత, రాజ్యసభ సభ్యులు మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డా.బండి పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్ట్ శ్రీమతి బండి అన్విదల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత ఇంజినీరింగ్ విద్యను సాయిస్ఫూర్తి స్టూడెంట్ స్పాన్సర్షిప్ కార్యక్రమాన్ని 100 మంది విద్యార్థులకు విద్యనందించాలనే గొప్ప సంకల్పంతో ఈ నెల 5వ తేదీన ఉదయం 9.30 నిమిషాలకు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో ఎలిజిబిలిటి టెస్ట్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి ఊటుకూరి శేషారత్న



కుమారి, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డిలు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపిసి మొదటి సంవత్సరంలో 380 ఆర్కులు ఉన్న విద్యార్థినీ, విద్యార్థులకు ఈనెల 5వ తేదీన (ఆదివారం) ఉదయం 9.30 నిమిషాలకు పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ ఎలిజిబిలిటీ పరీక్షకు వచ్చే విద్యార్థినీ, విద్యార్థులు తమతో పాటు ఎంపిసి ఫస్ట్ ఇయర్ మార్కుల (మెమో జీరాక్స్)ను వెంట తీసుకొని రావలెనని తెలిపారు. ఈ పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి నాలుగు సంవత్సరాలు పాటు ఉచితంగా ఇంజనీరింగ్ విద్యను అందించడమే కాకుండా మొదటి సంవత్సరంలో జాయిన్ అయిన విద్యార్థులకు జాయినింగ్ ఇన్సెంటివ్ కింద రూ . 30,000ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వివరాలకు కళాశాల వెబ్ సైట్ ఆన్‌లైన్ అప్లయ్ తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని, లేదా నేరుగా కళాశాలలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి ఊటుకూరి శేషారత్న కుమారి , కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, డైరెక్టర్ చెన్నుపాటి విజయ్ కుమార్, కళాశాల చీఫ్ కౌన్సిలర్ కోటగిరి వెంకట జవహర్, వివిధ బ్రాంచ్‌ల విభాగాధిపతులు పేర్కొన్నారు.

## సివి రామన్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

తల్లాడ, ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త): సివి రామన్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకుని సైన్స్‌లో రాణించాలని స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. మంగళవారం స్థానిక లూర్దు మాత పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ సివి. రామన్ 1930లోనే నోబెల్ బహుమతి అందుకున్నారని ఆయన్ను ఆదర్శంగా తీసుకుని నేటి యువత శాస్త్ర సాంకేతిక రంగాలపై అవగాహన పెంపొందించుకుని రాణించాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు రూపొందించిన స్టాల్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. మనిషి నాడి వ్యవస్థ పనిచేయు విధానంపై విద్యార్థులు కళ్లకు కట్టినట్లు చిత్రాలను రూపొందించారు. కార్యక్రమానంతరం నిర్వహించిన సాంసృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సివి రామన్ చిత్రపటానికి




నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎం దాసరి జస్సిత మేరి ఎమ్మెల్యే సండ్రను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొడ్డా శ్రీను, మండల పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, ఎంఇఒ దామోదరప్రసాద్, ఉప సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు, జివిఆర్, ఎంపిటిసి రుద్రాక్ష బ్రహ్మం, తేళ్ళూరి రఘు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ప్యూరిఫై మిని వాటర్ ట్యాంకు వితరణ

సత్తుపల్లి,ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త): సత్తుపల్లి మండలంలోని పాకలగూడెం ప్రభుత్వపాఠశాలకు మంగళవారం ప్యూరిఫై మిని వాటర్ ట్యాంకును సత్తుపల్లి వాసవి క్లబ్ గ్రేటర్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వావసి క్లబ్ డిస్ట్రి వి 106 ఎ హెల్త్ క్యాంప్స్ చైర్మన్ మోరిశెట్టి సాంబశివరావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు పరిశుద్ధమైన నీటిని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో చిన్నారులకు ఈ ప్యూరిఫై మిని వాటర్ ట్యాంక్‌ను పాఠశాలకు వితరణ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కంటి వెలుగుకు మంచి స్పందన

వైరా, మండలంలోని తాటిపూడి, రెబ్బవరం, గొల్లపూడి గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత ఉచిత కంటి వెలుగు వైద్యశిబిరానికి మంచి స్పందన లభించిందని కంటి వైద్యనిపుణులు ఆప్తాల్మిక్ డాక్టర్ పుంద్ర శ్యామ్‌బాబు తెలిపారు.

## దమ్మపేటలో టైలర్స్‌డే వేడుకలు



దమ్మపేట, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త): మండల కేంద్రం దమ్మపేటలో మంగళవారం టైలర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నంశెట్టి రంగయ్య ఇంటి వద్ద జరిగిన కార్యక్రమంలో సీనియర్ టైలర్ బండారి సూర్యనారాయణ జెండా ఆవిష్కరించారు. యూనియన్ అధ్యక్షులు చెవ్వ పోలయ్య మాట్లాడుతూ టైలర్స్‌ను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని, డబుల్‌బెడ్‌రూమ్ గృహాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. విలయమ్స్ హోవే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొండయ్య, కె అనీఫ్, కందుల మారేశ్వరావు, మురహరి నాగరాజు, శ్రీరాములు పురుషోత్తం, ఎం ప్రసాద్, పానుగంటి రాంబాబు, పోలారావు, రమణ, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు



దమ్మపేట, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త): మండలంలోని పలు పాఠశాలలో మంగళవారం సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని గొల్లగూడెం ఆశ్రమ పాఠశాలలో సివిరామన్ జయ్యుు విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం విజయలక్ష్మి, ఉపాధ్యాయులు బొర్రా పాపయ్య, పూనెం స్వరూప రాణి, ప్రతాప్, సరోజిని, తిరుపతమ్మ, జ్యోతి, కన్నయ్య, రజని, దుర్గ, భవాని, రాజేష్ ల పాల్గొన్నారు. దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.

## మాదిగల అమర వీరుల దినోత్సవాన్ని జరపాలి

దమ్మపేట, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త): మార్చి 1న జరుగు మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని గ్రామ గ్రామాన నిర్వహించాలనిఎంఆర్‌పిఎస్‌నాయకులు కోరారు. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, మహాజన సోషలిస్ట్ పార్టీ నాయకులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు జాతి లక్ష్యసాధనకై జరుగుతున్న ఉద్యమంలో వారు చేసిన ప్రాణ త్యాగాలు వెలకట్టలేనివి స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు.

## టైలర్స్‌డే వేడుకల్లో పాల్గొన్న ఎంపిపి

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):



మంగళవారం మండల టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన టైలర్స్‌డే వేడుకల్లో స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పాల్గొన్నారు. గెస్ట్‌హౌస్ ప్రాంగణం వద్ద జరిగిన కార్యక్రమంలో కుట్టుమిషన్ సృష్టికర్త చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంపిపి మాట్లాడుతూ టైలర్స్ అందరికి ఎ మ్మెల్యే మెచ్చా ఎప్పుడూ అందుబాటులో ఉంటారని టైలర్స్‌కు కావల్సిన కమ్యునిటీ హాల్ విషయాన్ని తాను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రామకృష్ణ, రఫీ, సత్యనారాయణ, సాంబశివరావు, చింతయ్య, కాంతారావు, శ్రీను, జగన్, సుజాత, లక్ష్మి, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.




# ఇజిఎస్ పనులపై సామాజిక తనిఖీ ప్రారంభం

*-పలు పనుల కొలతలలో తేడాలు-రిజిస్టర్ల నిర్వహణ అంతంత మాత్రం*
*-నిబంధనలకు విరుద్ధంగా గొర్రెలు షెడ్లు -రూ.3.99 కోట్ల మెటీరియల్‌కు బిల్స్ లేవు*

**కారేపల్లి, ప్రభాతవార్త,ఫిబ్రవరి 28**
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులకు సంబంధించి కారేపల్లిలో మంగళవారం సామాజిక తనిఖీ ప్రారంభమైంది. సామాజిక తనిఖీ బృందం ఆయా గ్రామాలలో పరిశీలించిన ఉపాధి పనులలో ఎన్నో అవకతవకలు బయటకొస్తున్నాయి. మండల వ్యాప్తంగా వైకుంఠదామం, డంపింగ్‌యార్డు మెటీరియల్ పనులకు సంబంధించి రూ. 3కోట్ల 99లక్షల మెటీరియల్స్‌కు బిల్లు లేనట్టుగా గుర్తించారు. అదేవిధంగా పలు గ్రామాలలో కాంపోస్టు షెడ్ పనులలో కొలతలు తేడాలలో గుర్తింపుతోపాటు ఇజిఎస్ పనులకు సంబంధించి ఉపాధి హామీ కూలీల మస్టర్ల నిర్వహణ సరిగా లేనట్లు కనుగొన్నారు. కొన్ని పంచాయతీలలో నిర్వహించాల్సిన నిర్వహణ తీరు సరిగా లేనట్టు గమనించారు. పంచాయతీలలో మంజూరైన గొర్రెల షెడ్లకు సంబంధించి నిబంధనల ప్రకారం



నిర్మించలేదని తమ నివేదికల్లో పేర్కొనడం విశేషం. ఎంపిడివో చంద్రశేఖర్ అధ్యక్షతన సామాజిక తనిఖీ ప్రజావేదిక ప్రారంభమైంది. 5 పంచాయతీలకు సంబంధించి పనుల నివేదికను అందజేసారు. ప్రధానంగా ఆయా పంచాయతీలలో సంబంధిత కార్యదర్శులు తమ రికార్డులను సక్రమంగా రాయకపోవడంతో పాటు పరిశీలనకు వచ్చిన సామాజిక బృందం సభ్యులకు కార్యదర్శులు రికార్డులు అందజేయనట్లుగా గుర్తించారు. కోమట్లగూడెం, గేటితండా, సూర్యతండా, చీమలపాడు, బాజుమల్లాయిగూడెం, మట్లగూడెం పంచాయతీలకు సంబంధించి అధికారుల పర్యవేక్షణలో నివేదికలను పరిశీలించారు. హరితహారం పథకం కింద ప్రకృతివనాలు, ఎవెన్యూ ప్లాంటేషన్‌లో నాటిన మొక్కలకు సంబంధించి మొక్కలు చనిపోయిన విషయాన్నిగుర్తించిన తనిఖీ బృందం నివేదికలకు అనుగుణంగా నూతన మొక్కలు నాటాలని డిఆర్‌డిఎ ఎడి శిరీష ఆదేశించారు. సరైన ఆధారాలు లభించకపోవడంతో కోమట్లగూడెం పంచాయతీ రూ. 24229లు, బోటితండా రూ. 6130, చీమలపాడు పంచాయతీ రూ. 1000 రికవరీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాలోతు శకుంతల, జడ్పిటిసి వాంకుడోతు జగన్, ఈసి సుధీర్, ఎపివో రంగనాయకమ్మ, ఎస్ఆర్పీ జి రమేష్, విజిలెన్స్ డిఇఒ పవన్, ఎపిడి శ్రీదేవి, ఎస్ఆర్‌పి వెంకన్న ఇసి చంద్రశేఖర్, చీమలపాడు సర్పంచ్ మాలోతు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్‌డే వేడుకలు

**వైరా, ఫిబ్రవరి28,ప్రభాతవార్త:**
వైరా మండల కేంద్రంలోని గాంధీచౌక్‌లో టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుట్టుమిషన్ సృష్టికర్త విలయమ్స్ హోవే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుట్టుమిషన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో టైలర్స్ ప్రదర్శన నిర్వహించారు. సంఘం నాయకులు మాట్లాడుతూ



చేతివృత్తిదారులైన టైలర్స్‌కు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల దుస్తుల కాంట్రాక్ట్ వర్క్‌ను టైలర్స్‌కు అందించాలని కోరారు. చేతివృత్తిదారులైన నిరుపేద టైలర్స్‌కు ఇళ్ళ స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు, టైలరింగ్ షాపులకు ఉచిత విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టైలర్ అసోసియేషన్ సంఘం అధ్యక్షులు వరపర్ల సంసోన్, ఉపాధ్యక్షులు షేక్ బాదుల్లా, టైలర్స్ అసోసియేషన్ సొసైటీ అధ్యక్షులు గుత్తికొండ శివరామకృష్ణ, కార్యదర్శి పద్మారావు, మహిళా సంఘం అధ్యక్షురాలు బొగ్గారపు సునీత, దోసపాటి దుర్గ, భద్రావతి, మిట్టపల్లి అరుణ, దోసపాటి అరుణ, టైలర్ అసోసియేషన్ సీనియర్ నాయకులు జి.కె.మూర్తి, టి.రంగయ్య, శివారెడినడ, గౌరవ అధ్యక్షులు గోపాలరావు, షేక్ షరీఫ్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కెజిబివిలో ఘనంగా జాతీయ సైన్సుదినోత్సవం




**కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28**
కారేపల్లిలోగల కస్తూరిబా గాంధీ పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్సు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు పలు రకాల సైన్సు పరికరాలు తయారుచేసి వాటి ప్రాధాన్యతను తెలిపారు. విద్యార్థులు రంగోలిలో పాల్గొని వివిధ రకాల సైన్సు ఎగ్జిబిషన్‌ను ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఝాన్సీ సౌజన్య, కవిత, విజయలక్ష్మీ, ఎం స్వాతి, కె మాధవి,అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక బద్ధంగా చదివితే లక్ష్యాన్ని సాధించవచ్చు



**కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28**
విద్యార్థులు పరీక్షల సమయంలో ప్రణాళికా బద్ధంగా చదివితే తమ లక్ష్యాలను అధిగమించవచ్చని జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర్‌శర్మ సూచించారు. కారేపల్లి ఆదర్శ పాఠశాలను మంగళవారం సందర్శించి విద్యార్థుల సామర్థ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. పరీక్షలలో విద్యార్థులు నేర్చుకోవాల్సిన అంశాలు ఇతర వివరాలను అడిగి తెలుసుకుని సూచనలు చేసారు విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం గురించి ప్రిన్సిపాల్ అక్తర్‌ను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఈజిఎస్ పెండింగ్ బిల్లులు చెల్లించాలి



**కారేపల్లి, ప్రభాతవార్త,ఫిబ్రవరి 28**
జాతీయ ఉపాధి హామీ పథకం కింద కూలీలకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు తక్షణమే అందజేయాలని కోరుతూ మంగళవారం డిఆర్‌డిఓ ఎడి శిరీషకు సిపిఎం నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యూబిక్ మీటర్‌కు రూ.400 చెల్లించాలని పని ప్రదేశాలలో మౌలిక వసతులు ఏర్పాటుచేయాలని కూలీలకు రెండుపూటలా పని దినాలు తగ్గించాలని కోరారు అదేవిధంగా జాబ్‌కార్డు ఉన్న వారికి 200 పనిదినాలు కల్పించటంతోపాటు వారం వారం బిల్లులు పోస్టుఆఫీసు ద్వారా చెల్లించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపిడివో చంద్రశేఖర్, ఎంపిపి శకుంతల పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల వైరా నందు నేషనల్ సైన్స్‌డే



**వైరా, ఫిబవరి28,ప్రభాతవార్త:**
లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా వారి ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ ప్రకారం మంగళవారం నేషనల్ సైన్స్‌డే సందర్భంగా గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల వైరా నందు సి.వి.రామన్ గురించి జూనియర్, సీనియర్ పిల్లలకు పోటీ పరీక్షలు నిర్వహించి గెలుపొందిన పిల్లలకు బహుమతులు ప్రిన్సిపాల్ సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, లయన్స్ చింతలపూడి వెంకటేశ్వరరావు, అబ్బూరి రమేష్, అనంతాచారి, పులి కృష్ణార్జున్‌రావు, వనమా వెంకటేష్, కెవి.రత్నమాల, వైస్ ప్రిన్సిపాల్ కుసుమ, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ ఎస్.స్వప్న, ఎండి.ప్రవీణ్, సుల్తానా, ఎన్ఎం.ఈశ్వరి, ఎస్.సుజాత, డి.భవాని, ఎం.రమేష్, ఏ.ఝాన్సి పాల్గొన్నారు.

## ఖానాపురం పాఠశాల విద్యార్థులకు ప్యాడ్స్ పంపిణీ

**వైరా, ఫిబ్రవరి28,ప్రభాతవార్త:**
ఖానాపురం యుపిఎస్ పాఠశాలలో ఇంపాక్ట్ ఫౌండేషన్, శ్రీబాలాజి ఎస్టేట్స్ అండ్ కన్స్ట్రక్షన్ వారి ఆధ్వరనయంలో విద్యార్థిని, విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, పెన్నులు శ్రీబాలాజి ఎస్టేట్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ అధినేత వత్సవాయి రవి ఆధ్వర్యంలో సీనియర్ మార్కెటింగ్ మేనేజర్ గాలి వెంకటాద్రి అందించారు. మోటివేషన్ టీచర్ షేక్ ఖాదర్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణను అలవరచుకోవం, సమాజంలోఉత్తమ పౌరులుగా ఎదగడం కోసం విద్య ఎంతగానో తోడ్పడుతుందని, విద్యార్థులు అనేక రకాల ప్రాజెక్టులు తయారు చేసుకొని వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.రామకృష్ణ, జిల్లా కోఆప్షన్ సభ్యులు లాల్‌మహ్మద్, పాల్గొన్నారు.



## లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ ప్రోగ్రాం



**వైరా, ఫిబ్రవరి28,ప్రభాతవార్త:**
వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ ప్రోగ్రాం క్రింద కొమిరిశెట్టి శ్రీధర్, పుష్పావతి దంపతులు మంగళవారం 32వ రోజు మీల్స్ ఆన్ వీల్స్‌లో భాగంగా ఉచిత అల్పాహారం వైరా మున్సిపాలిటీ 8వ వార్డులో ఉచిత అల్పాహారం సుమారు 200 మందికి అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, కౌన్సిలర్ కన్నెగంటి సునీత, లయన్స్ ఏపూరి రాజారావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, రాయపూడి నారాయణరావు, రాయల కృష్ణారావు, లగడపాటి బోస్, కన్నెగంటి సైదులు, ఉడత శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఎమ్మెల్యే సండ్ర విస్తృత పర్యటన



**కల్లూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కల్లూరు మండలంలో మంగళవారం పర్యటించి పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొని ఆశీర్వాదాలు అందజేశారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. మండల పరిధిలోని చిన్నకోరుకొండి గ్రామానికి చెందిన యాస వెంకటేశ్వరరావు, పద్మావతిల మనుమడు చిరంజీవి రామకృష్ణ అన్నప్రాశన వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అలాగే ఇటీవల చిన్నకోరుకొండి గ్రామంలో ఇటీవల మృతిచెందిన మేకల ప్రభాకర్‌రావు, బచ్చు లక్ష్మి, మాడుగుల హుస్సేన్‌ల కుటుంబాలను ఎమ్మెల్యే సండ్ర వారి నివాసాలకు వెళ్ళి పరామర్శించి, మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. పలు కుటుంబాలకు ఆర్థిక సాయాలుచేసి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, సర్పంచ్ నామా రాధమ్మ, వెంకటేశ్వరరావు, మండల కోఆప్షన్ షేక్ కమ్లి, మండల యూత్ అధ్యక్షుడు పెడకంటి రామకృష్ణ, మండల సెక్రటరి కొరకొప్పు ప్రసాద్, ఎంపిటిసి జిల్లెళ్ళ మార్తమ్మ, ఎఎంసి డైరెక్టర్ కట్టా అర్లప్ప, మండల ఎస్సీ సెల్ అధ్యక్ష కార్యదర్శులు ఉబ్బన వెంకటరత్నం, బొక్కా వెంకటేశ్వర్లు, నాయకులు సీహెచ్. కిరణ్, షేక్ ఖాదర్, నామ మైసయ్య, రెడ్డి నరసింహారావు, మాడుగుల సుదర్శన్, పసుపులేటి శ్రీనివాసరావు, తండు రాములు, కంభంపాటి పుల్లాచారి, మంచాల కృష్ణ, బొల్లెపోగు రవి తదితరులు పాల్గొన్నారు.




## పెనుబల్లిలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు



**పెనుబల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

టైలర్స్ డే వేడుకలను మంగళవారం కల్లూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని వియం. బంజర్ సెంటర్ నందు సీనియర్ టైలర్ షేక్ అబ్దుల్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కుట్టు మిషన్ కనిపెట్టిన విలియం హోవే చిత్రపటానికి పూలమాలలు వేశారు. పెనుబల్లి యూనియన్ వ్యవస్థాపకులు స్వర్గీయ చలమాల గంగాధర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టైలర్స్ డేను పురస్కరించుకుని సిపిఎం పార్టీ నాయకులు చలమాల విఠల్‌రావు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టైలర్స్ యూనియన్‌కి ఎప్పుడు అందుబాటులో ఉంటానని, టైలర్లను ప్రభుత్వమే ఆర్థికంగా అదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ యూనియన్ అధ్యక్షులు పానెం నాగేశ్వరరావు, ఎస్‌కె. భాష, మల్లెల శ్రీను, గౌస్, స్వర్గం సత్యనారాయణ, బుర్రి వెంకటేశ్వరరావు, ఖుదావలి, కాలం సాహెబ్, నరసింహారావు, సత్యనారాయణ, అబ్బాస్, జాని, అబ్దుల్, కృష్ణ, గఫూర్, దస్తగిరి, బాలకృష్ణ, సిఐటియు నాయకులు రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ సంత్ జయంతి వేడుకలు

**కల్లూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



కల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్రకు ప్రజాప్రతినిధులు, గిరిజన మహిళలు, నాయకులు సాంప్రదాయ నృత్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. తొలుత సండ్ర సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ సేవాలాల్ మహరాజ్ జయంతి కార్యక్రమాన్ని ఇన్ని సంవత్సరాలుగా నిర్వహించుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సీహెచ్. సూర్యనారాయణ, డిఆర్‌డిఏ పిడి ఎం. విద్యాచందన, తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, ఎంపిడిఓ బి.రవికుమార్, ఎస్ఐ రఘు, ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, రై.స.స. మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, జిల్లా కమిటి సభ్యులు పసుమర్తి చందర్‌రావు, మండల కోఆప్షన్ షేక్ కమ్లి, టీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, మండల సెక్రటరి కొరకొప్పు ప్రసాద్, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీని జయప్రదం చేయండి

**తల్లాడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

ఏప్రిల్ 5న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక దొడ్డా కృష్ణయ్య భవనంలో షేక్ మస్తాన్ అధ్యక్షతన జరిగిన కార్మిక కర్షక సదస్సులో ఆయన మాట్లాడుతూ మోడి ప్రభుత్వం వ్యవసాయాన్ని దాన్ని అనుబంధ రంగాలైన వ్యవసాయ కార్మిక, కార్మిక రంగాన్ని చేసే కుట్ర జరుగుతుందన్నారు. వ్యవసాయ రంగానికి బడ్జెట్లో కేటాయింపులు తగ్గించారని, ఉపాధికి హామికి నిధుల కోత విధించారని, కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి నిర్వీర్యం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు శీలం సత్యనారాయణరెడ్డి, సీలం ఫకీరమ్మ, అయినాల రామలింగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం



రైతు సంఘం నాయకులు చల్లా నాగేశ్వరరావు, షేక్ నన్నేసాహెబ్, మన్నేపల్లి రామారావు, ఆదూరి జీవరత్నం, సత్తెనపల్లి నరేష్, సైదులు, ముచ్చింతల చెన్నయ్య, దూళ్ళ జనార్ధన్, ఐలూరు సత్యనారాయణరెడ్డి, పులి వెంకట నరసయ్య, లోకేశ్వరరావు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న అరుణోదయ విద్యార్థుల సైన్స్ ఎక్స్‌పో

**పెనుబల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



సైన్స్ పితామహుడు సర్ సివి. రామన్ జయంతి సందర్భంగా అరుణోదయ మెరిట్ స్కూల్‌లో సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివి. ప్రసాదరావు, డైరెక్టర్ శ్రీను సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలలో సైన్స్ ఎక్స్‌పో కార్యక్రమం నిర్వహించి, సైన్స్ విభాగానికి సంబంధించి ప్రదర్శించిన పలు అంశాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వివి. ప్రసాదరావు, బి. శంకర్, శ్రీను, సైన్స్ ఉపాధ్యాయులు శ్రీదేవి, సునీత, రంజిత్, షాహెదా, దివ్య, శ్రీవాణి, రిజ్వానా పాల్గొన్నారు.

## ఐజేయూ సత్తుపల్లి డివిజన్ కమిటీలో తల్లాడ మండలం నుండి ముగ్గురు ఎంపిక

**తల్లాడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

సత్తుపల్లి నియోజకవర్గ టీయూడబ్ల్యూజే (ఐజేయు) సత్తుపల్లి డివిజన్ కమిటి సమావేశంలో తల్లాడ మండలానికి చెందిన ముగ్గురు ఎంపిక అయ్యారు. డివిజన్ ఉపాధ్యక్షులుగా తాళ్ళూరి దర్గయ్య, సంయుక్త కార్యదర్శిగా కాసర్ల సురేందర్‌రెడ్డి, ప్రచార కార్యదర్శిగా వేము విజయ్ ఎన్నికయ్యారు. సత్తుపల్లిలో ఎస్‌కె. ఖాదర్‌బాబా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముగ్గురు ఎంపిక కావడం పట్ల పలువురు జర్నలిస్టులు, నాయకులు వారిని అభినందించారు.







## బ్యాంకు లింకేజి ,స్త్రీ నిధి రుణాలను రికవరీ చేయండి



**సత్తుపల్లి,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:**

బ్యాంకు లింకేజీ లు, స్త్రీ నిధి రు ణాల చెల్లింపులు మార్చి నెలాఖ రులోగా సరైన సమయానికి రికవరీల లక్ష్యం సాధించాలని డిఆర్‌డిఓ విద్యా చందన సిబ్బందికి సూచించారు. మంగళవారం పె నుబల్లి, సత్తుపల్లి, వేంసూరు మండలాల సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి డిపిఎం ఫామ్ శ్రీనివాస్ హాజరైనారు. డిఆర్‌డిఓ విద్యా చందన మాట్లాడుతూ 2022-2023 సంవత్సరానికి బ్యాంక్ లింకేజి, పిఎంఎఫ్ ఎంఇ బ్యాంకు లింకేజీలు, స్త్రీ నిధి రుణాల చెల్లింపులు మార్చి నెలాఖరులోగా సరైన సమయానికి రికవరీల లక్ష్యం సాధించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఎంలు నాగపుల్లారావు, వెంకట సుబ్బారావు, సీసీలు ప్రసాద్‌రావు, షబ్బీర్, మోహన్‌రావు, రామారావు, కృష్ణ, ప్రసాద్, మేనేజర్ కుసుమ పాల్గొన్నారు.

# విష్ణుమోహన్‌రావుకు అభినందనలు

**తల్లాడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

సాయిబాబా ఆలయ నిర్మాణ దాతల్లో ఒకరైన దారా విష్ణుమోహన్‌రావు, రాజ్యలక్ష్మి దంపతులు ఆలయం సాక్షిగా 48వ వివాహ వార్షికోత్సవం మంగళవారం అన్నారుగూడెంలోని సాయిబాబా ఆలయంలో నిర్వహించారు. ఆలయ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన దివంగత దిరిశాల భద్రయ్య, మారెళ్ళ లక్ష్మణరావు, దారా విష్ణుమోహన్‌రావు స్నేహితులతో పాటు ఆలయ నిర్మాణంలో కీలక పాత్ర పోషించడంతో వార్షికోత్సవ సందర్భంగా మిత్రుల సమక్షంలో వివాహ మహోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విష్ణుమోహన్‌రావు దంపతులను ఆయన శాలువాలు, పూలమాలతో సన్మానించి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత, నాయకులు తుమ్మలపల్లి రమేష్, ఆలయ కమిటి సభ్యులు పాపినేని మదనయ్య, పూనాటి సత్యం, నున్నా సాందీపులు, ఆపతి రామారావు, వెంకటేశ్వర రావు, దుగ్గినేని గోపయ్య పాల్గొన్నారు.



**తహశీల్దార్ పూజలు...** తహశీల్దార్ జి. శ్రీలత ఆలయంలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెను సన్మానించారు.

**డాక్టర్ రాగమయి అన్నదానం...**

అన్నారుగూడెంలో సాయిబాబా ఆలయ వార్షికోత్సవంలో డాక్టర్ రాగమయి అన్నదానం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి నిర్వాహకులు ఆమెను సన్మానించారు.

## మల్లారంలో మస్టర్లు తనిఖీ చేసిన డిఆర్‌డిఓ

**తల్లాడ,** మల్లారం గ్రామంలో డిఆర్‌డిఓ ఎం. విద్యాచందన్ కూలీల మస్టర్లను తనికీ చేశారు. మంగళవారం ఉదయం ఉపాధి హామి పథకంలో కూలీలకు ఇచ్చే మస్టర్లను పరిశీలించారు. కనీస వేతనం వచ్చే విధంగా కూలీల చేత పనులు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి, ఏపిడి, ఏపిఓ కోటయ్య, ఈసి షేక్ నజీర్, టెక్నికల్ అసిస్టెంట్ రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ పుల్లయ్య పాల్గొన్నారు.

# తొలిమెట్టు అమలుపై క్షేత్ర స్థాయిలో తనిఖీలు

ఖమ్మం రూరల్, ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల ప్రాథమిక విద్యా ప్రమాణాల మెరుగుదలకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం చిన్న వెంకటగిరి మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో తొలిమెట్టు అమలుపై క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యార్థుల ప్రాథమిక విద్యా ప్రమాణాలు మెరుగుపర్చడం, వారికి చదవడం, రాయడం సులభతరం చేసేలా తొలిమెట్టు కార్యక్రమం చేపట్టి, అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి మాసం విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించి,



ఫలితాల ఆధారంగా బోధన చేపట్టాలన్నారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆమె అన్నారు. విద్యా సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. అనంతరం సైన్స్ డేను పురస్కరించుకుని జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్‌ను



అదనపు కలెక్టర్ ప్రారంభించి, తిలకించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలని, ఇట్టి కార్యక్రమాల్లో పాలుపంచుకొనేలా ప్రోత్సహించాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఎంపీడీఓ అశోక్, ఎంపిఓ శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# దేశాన్ని అగ్రస్థానంలో నిల్పిన ప్రధాని మోడి

నేలకొండపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: అభివృద్ధిపథంలో ప్రపంచంలోనే భారతదేశాన్ని ప్రధాన మంత్రి నరేంద్రమోడి అగ్రస్థానంలో నిలిపారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తోందని ఆయన చెప్పారు. మంగళవారం నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రజా గోస, బిజెపి భరోసా మూడు శక్తి కేంద్రాల కార్నర్ మీటింగ్ బిజెపి నాయకుడు భవనాసి దుర్గారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రజలకు ఇచ్చిన



హామీలను విస్మరించాడని ఆయన విమర్శించారు. తెలంగాణ ప్రజల నమ్మకాన్ని కేసిఆర్ వమ్ముచేసారని ఆయన దుయ్యబట్టారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నాడని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ పథకాల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నాడని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ముఖ్యమంత్రి కేసిఆర్ మోసం చేసారని ఆయన అన్నారు. రాష్ట్ర బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత చర్యలను బిజెపి శ్రేణులు ప్రజలకు వివరించి చైతన్యపర్చాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి మండల బిజెపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు షేక్.షరీఫుద్దీన్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మీగడ గోపి, బిజెపి జిల్లా, మండల నాయకులు కోటి హనుమంతరావు, సూరేపల్లి జ్ఞానరత్నం, కాళింగ వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఆర్ చికిత్స గురించి అవగాహన

ఖమ్మం రూరల్, ప్రభాతవార్త స్థానిక ఖమ్మం రూరల్ మండలంలోని ప్రియదర్శిని మహిళల ఇంజనీరింగ్ కళాశాలలో పోలీస్ డిపార్ట్‌మెంట్ వారు కాన్సిస్టెబుల్స్, ఆటో, బస్ డ్రైవర్లకు యాక్సిడెంట్ ఫస్ట్ రెస్పాండర్, సీపీఆర్ చికిత్స గురించి మంగళవారం అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ బస్వరెడ్డి మాట్లాడుతూ.... అపద సమయంలో దిక్కుతోచని స్థితిలో ఉన్న వారికి అభయహస్తమిస్తూ, వారికి న్యాయం చేయటమే పోలీసులు యొక్క ముఖ్య నిధి అని 100డబుల్ చేయటం వల్ల క్షణాల్లో పోలీసు సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుంటారని తెలిపారు. ఆపద సమయంలో మనం చేసే ప్రథమ చికిత్స ఒక ప్రాణాన్ని నిలపెడుతుందని, అటువంటి ప్రథమ చికిత్స ప్రక్రియను తెలుసుకోవడం ఎంతో అవసరం. సీపీఆర్





ప్రక్రియ ఏలా నిర్వహించాలో తెలుసుకోవడం వలన ప్రాణాలను కాపాడవచ్చు. సీపీఆర్ ప్రక్రియను గుండె ఆగిపోయిన వెంటనే నిర్వహించడం వల్ల బ్రతికే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఎప్పుడైతే మనిషి స్పృహ లేకుండా ఉంటారో ఆ సమయంలో సీపీఆర్ ప్రక్రియను చేయడం వల్ల వైద్యం చేయక ముందు ఆక్సిజన్, ఆర్టిఫిషియల్ సర్క్యులేషన్ అందుతుంది. ఒకవేళ ఇలాంటి ఎమర్జెన్సీ పరిస్థితులు వస్తే ముందుగా అంబులెన్స్‌కు ఫోన్ చేయాలని, అంబులెన్స్ వచ్చేలోగా సీపీఆర్‌ను తప్పకుండా చేయాలని, దాంతో వీలైనంత రిస్క్ తగ్గుతుందని డా॥ మధుసూదన్‌రావు, ఈఎంఆర్ఐ తెలిపారు. సీపీఆర్ ఏలా చేయాలో...? నమూనా ద్వారా చూపించారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ ఏసీపీ రహెజ్ రమేష్, ట్రాఫిక్ సీఐ అశోక్‌రెడ్డి, రూరల్ సీఐ శ్రీనివాస్, రూరల్ ఎస్సై వెంకటకృష్ణలు ఈ వేదికకు వచ్చిన కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# చివరి ఆయకట్టు వరకు నీళ్ళు ఇవ్వండి

ముదిగొండ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త ముదిగొండ మండలంలో వివిధ గ్రామాలలో మొక్కజొన్న వరి పంటను సాగు చేస్తున్న రైతులు సాగర్ నీళ్లు అందక అవేదనకు గురౌతున్నారు. సాగర్ కాల్వలకు చివర ఉండటంతో నీరు అందక పొలాలు ఎండిపోతున్నాయని, వివిధ గ్రామాల రైతులు నేటిపారుదల శాఖ ఉన్నత అధికారులకు ఎన్నిసార్లు వినతిపత్రం ఇచ్చిన రైతుల గోస అధికారులకు పట్టడం లేదని, చివరి ఆయకట్టు రైతులు అధికారులపై మండిపడుతున్నారు. కాంట్రాక్టర్లకు దళారులకు ఏ కష్టం వచ్చినా స్పందించే అధికారులు రైతుకు కష్టం వస్తే ఎందుకు పట్టించుకోవడం లేదని రైతులు ప్రశ్నిస్తున్నారు. చివర ఆయకట్టు వరకు నీళ్లుఇవ్వాలి అంటే.. కొమ్మినేని రమేష్‌బాబు ముదిగొండలో చివరాయకట్టు వరకు నీళ్ళు ఇవ్వాలని రైతులను నష్టపోకుండా రైతులకు పంటను కాపాడాలని లేనియెడల కాంగ్రెస్ పార్టీ



ఆధ్వర్యంలో ఆందోలన చేపడుతామని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జడ్పీటీసీ మందరపు నాగేశ్వరరావు, టీసీసెల్ అధ్యక్షులు పల్లపాటి కృష్ణా, మాజీ ఎంపీటీసీ కందిమళ్ల ఎంపీటీసీ కందిమళ్ళ వీరబాబు, నాయకులు, తాటికొండ రమేష్, రాఘవులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.




## ద్రాష్ట్రంలో అమలౌతున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శమని మండల బీఆర్ఎస్ ప్రచార కార్యదర్శి సామ శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం పేర్కొన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... కేసిఆర్ రాష్ట్రంలో నున్న పేత ప్రజలు ఆర్థిక అభివృద్ధి చెందేందుకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలను అన్ని రకాలుగా ఆదుకుంటున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొన్న ప్రజలు స్వరాష్ట్ర సాధించుకున్న తర్వాత తెలంగాణ ప్రజలు అన్ని విధాల ఆర్థికంగా అభివృద్ధి చెందారన్నారు. పాలేరు శాసన సభ్యులు కందాళ ఉపేందర్‌రెడ్డి ప్రతినిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏ కుటుంబంలో ఆపద వచ్చిన వారి సమస్యలను పరిష్కరిస్తూ అందరివాడు అయ్యాడని ఆయన అన్నారు. రానున్న అసెంబ్లీ ఎలక్షన్‌లో కందాళ ఉపేందర్‌రెడ్డి గెలుపు నల్లేరు మీద నడకేనని అన్న జోష్యం చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాత మధు ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపు ఖాయమన్నారు. ప్రతి కార్యకర్త ప్రభుత్వం సంక్షేమ పథకాలు గ్రామాల్లో ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేయాలన్నారు.

## గొర్రెల, మేకల పెంకందారులు ఆర్థికంగా ఎదగాలి



నేలకొండపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: జీవాల ఎదుగుదలతో గొర్రెల, మేకల పెంపకందారులు ఆర్థికంగా ఎదగాలని ఆచార్లగూడెం సర్పంచ్ రేగూరి శ్రావణ్‌కుమార్ వెల్లడించారు. గొర్రెలు, మేకల ఎదుగుదలకు నట్టల మందు ఎంతో ఉపయోగపడుతుందని , నట్టల మందు కార్యక్రమాన్ని గొర్రెల, మేకల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రాజేశ్వరపురం పశువైద్యాధికారి డాక్టర్ టి.సంజయరెడ్డి మాట్లాడుతూ గొర్రెలు, మేకలకు నట్టల మందును త్రాగించడం వలన ఎదుగుదల ఎక్కువగా ఉంటుందని, మరణాలు తక్కువగా ఉంటాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆచార్లగూడెం గొర్రెల సహకార సంఘం అధ్యక్షుడు అమిరబోయిన భిక్షమయ్య, కార్యదర్శి మాగం సైదయ్య, వార్డు మెంబర్ మార్తి గోపి, లిక్కి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రీతి మృతి పై సమగ్ర న్యాయ విచారణ జరగాలి




నేలకొండపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: మెడికల్ విద్యార్థిని ధరావత్ ప్రీతి మృతి పై సమగ్ర న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు మంగళవారం నేలకొండపల్లి నందు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేయాలని, కేఎంసి సూపరిండెంట్, ప్రిన్స్‌పాల్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని వారు నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి జాన్సీ, పిడిఎస్‌యు పాలేరు డివిజన్ కార్యదర్శి సతీష్, ఐఎఫ్‌టియు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు, నాయకులు పగిడికత్తుల లక్ష్మీ, తుడుం నీలమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్‌శాఖలో ఆర్మడ్ రిజర్వ్ విభాగం పాత్ర చాలా కీలకం

### - జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:

పోలీస్‌శాఖలో ఆర్మడ్ రిజర్వ్ విభాగం పాత్ర చాలా కీలకం అని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ హేమచంద్రాపురంలో జిల్లా సాయుధ దళ విభాగంలో జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల విధులు నిర్వర్తించే ఏఆర్ అధికారులు, సిబ్బందికి గత 15 రోజులుగా మొబిలైజేషన్‌లో భాగంగా వారి విధుల్లో మరలా తిరిగి శిక్షణను పొందడం జరిగింది. ముగింపు కార్యక్రమం అయిన డీ మొబిలైజేషన్‌కు ఎస్పీ వినిత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్‌బాబు ఆధ్వర్యంలో ప్రణాళిక ప్రకారం ఈడీ మొబిలైజేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎస్పీ జిల్లా సాయుధ బలగాల విభాగం తరపున పరేడ్ కమాండర్ ఆర్ఐ దామోదర్ నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం 4 ప్లాటూన్స్ ద్వారా జరిగిన మొబిలైజేషన్ పరేడ్‌ను ఎస్పీ వీక్షించారు. తర్వాత జిల్లా డాగ్ స్క్వాడ్ నరడిల్, లాఠీ డ్రిల్,



మాబ్ ఆపరేషన్ తదితర అంశాలపై ఏఆర్ సిబ్బంది తమ విధుల తీరును వ్యక్తపరుస్తూ గత 15 రోజులుగా వారు తీసుకున్న శిక్షనను ప్రదర్శించారు. నిరంతరం ప్రజాసేవలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పోలీస్‌శాఖలో విధులను నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా



కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా సాయుధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరలో వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఎస్పీ అన్నారు.




## నేరస్తులకు శిక్షపడే విధంగా కృషి చేయాలి : ఎస్పీ వినీత్

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:

పెండింగ్ ట్రయల్ కేసులలో నేరస్తులకు త్వరితగతిన శిక్షఫడే విధంగా చర్యలు తీసుకునేలా డిస్ట్రిక్ట్ లెవల్ పెండింగ్ ట్రయల్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీలో చైర్మన్‌గా జిల్లా ఎస్పీ వినీత్, వైస్ చైర్మన్‌గా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్, కన్వీనర్‌గా డీసీఆర్‌బీ డీఎస్పీ, సభ్యులుగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీసు అధికారులు ఉంటారు. ఈ సందర్భంగా ఐఎంఏ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఎస్పీ వినీత్ మాట్లాడుతూ... న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూనేరస్తులకు ఖచ్చితంగా శిక్ష పడే విధంగా ప్రతీ ఒక్కరూ బాధ్యతగా కృషి చేసేందుకు ఖచ్చితంగా శిక్ష పడే విధంగా ప్రతీ ఒక్కరూ బాధ్యతగా కృషి చేసేందుకే కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డీసీఆర్‌బీ డీఎస్పీ నందిరాం ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను, ఇప్పటి వరకు కన్విక్షన్ సాధించిన కేసుల వివరాలను తెలియజేశారు. పలు కేసుల్లో నేరస్తులకు




శిక్షఫడేవిధంగా కృషి చేసిన పీపీలు, కోర్టు డ్యూటీ ఆఫీసర్లకు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ కృష్ణమోహన్, పీపీలు పోసాని రాధాకృష్ణమూర్తి, కే.రామారావు, హైమావతి, కొత్తా వెంకటేశ్వర్లు, మహిధర్‌రెడ్డి, పీవీడీ లక్ష్మి, మీరజ్ పిర్దోజ్, ఏపీపీలు రచిత, దుర్గాబాయి, శ్రీనివాస్, లావణ్య, ఏఎస్పీ పంకజ్ పరితోష్, డీఎస్పీలు నందీరాం, రెహమాన్, వెంకటేష్, రమణమూర్తి, రాఘవేంద్రరావులు పాల్గొన్నారు.

# మార్చి 3వ తేదీన సువర్ణ ద్వాదశ వాహనం ప్రతిష్ట

### -వివరాలను వెల్లడించిన డా.ఎస్.ఎల్.కాంతారావు

### -ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన పట్టణ ప్రముఖులు

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి ప్రవాస భారతీయ వాసవి సంఘం ఎన్ఆర్ఐ వాసవి అసోసియేషన్ యూఎస్ఏ వారు 12 నూతన గోల్డ్ ప్లేటెడ్ వాహనాలను శ్రీస్వామి వారికి సమర్పించనున్నారు. దాదాపు 300ల సంవత్సరాల క్రితం భక్తరామదాసు శ్రీసీతారామ చంద్రస్వామి వారికి వాహనాలు సమర్పించగా ఈ వాహనాలు పురాతన కాలం నాటికి చెందినవి అవ్వడంతో వాటికి బదులుగా దాదాపు రూ.75లక్షల పూర్తి ప్రాజెక్టు ఖర్చుతో స్వామి వారికి నూతన వాహనాలు సమర్పించారు. ఈ ప్రతిష్ట మహోత్సవానికి సంబంధించిన వివరాలను భద్రాచలం పట్టణ ప్రముఖులు డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు మంగళవారం జీయర్‌మఠంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఎస్.ఎల్. కాంతారావు మాట్లాడుతూ ... 02.03.2023 గురువారం




అంకురార్పణ, 03.03.2023 శుక్రవారం ఉదయం 7.20 నిమిషాలకు సువర్ణ ద్వాదశ వాహనం ప్రతిష్ట, సాయంత్రం 4 గంటల నుండి బంగారు వాహనములపై స్వామి వారి తిరువీధి సేవ, 04.03.2023న శనివారం సాయంత్రం 6.30 నిమిషాలకు సార్వభౌమ వాహన సేవ నిర్వహించబడునని వివరించారు. ఈ కార్య క్రమం ఆహ్వాన పత్రికను మంగళవారం జీయం ˜మఠం నందు విడుదల చేశారు. కొత్త వాహనా లను భద్రాచలం బ్రిడ్జి నుండి అంబేర్కర్ సెంటర్ నుండి దేవాలయంకు మేళతాళాలతో ఊరేగిపుం గా శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంకు సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్, దేవస్థాన మాజీ కార్యనిర్వహ



ణాధికారి బి.శివాజీ, కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవిల పూర్తి సహకారంతో నిర్వహిం చబడుతున్నదని తెలియజేశారు. కావున భక్తులు, భద్రాద్రి వాసులు ఈ కార్యక్రమంలో పాల్గొని తరించాలని ఆహ్వాన కమిటీ సూచించారు ఈ కార్యక్రమంలో డా.ఎస్.ఎల్.కాంతారావు, పాకాల దుర్గాప్రసాద్, ఎస్.ఎన్.వీ.రామారావు, సీ.హెచ్. శ్రీనివాస్, జీ.వెంకటాచార్యులు, బి.కృష్ణయ్య, వై.సూర్య నారాయణ, అల్లం నాగేశ్వరరావు, మురళీకృష్ణ చార్యులు, వేదపండితులు రాము, రామ్‌స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ ప్రీతి మృతి కారకులను శిక్షించాలి

పాల్వంచ, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:

డాక్టర్ ప్రీతి మృతి కారకులను శిక్షించాలని, వాస్తవాలు నిగ్గు తేల్చాలని గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపకుడు రమేష్ రాథోడ్ అన్నారు. పాల్వంచ పట్టణ పరిధిలోని బస్టాండ్ సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ చేశారు. ఈ రోజుల్లో ఆడబిడ్డ భయపడాల్సి న పరిస్థితులు అలాంటి నితనయం ప్రతీ చోటా కనబడుతున్నాయని, కులంతో ముడి పడకుండా లేకుండా ఉండే పరిస్థితి లేదన్నారు. అందరూ సమానమే అన్ని నేర్పే చోటా విద్యాసంస్థల్లో ఇలాంటి చోటే వేదింపులు గురిచేయడం దారుణమని గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపకుడు రమేష్‌రాథోడ్ పేర్కొన్నారు. అయితే ఇక్కడ నేను ఒక విషయం చెప్పదల్చుకున్న జీవితం అంటే గెలవడం, ఓడిపోవడం అణచివేస్తే అణగారిపోవడం కాదని, ధైర్యంగా చిరి దాకా పోరాడాలని మాలోత్ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్ నాయక్, భరత్ నాయక్, శంకర్, సపావత్ బాలకృష్ణ, సురేష్, ఉపేందర్ నాయక్, దుర్గాప్రసాద్, మోహన్ కుమార్, మోహన్‌బాబు, ప్రియాంక, గీత, శ్రీదేవి, భూక్యా అనీల్ నాయక్, శంకర్, ఈశ్వర్ నాయక్, చెన్నారావు, జయదేవ్, రాజేంద్రప్రసాద్, భద్రు, రాందాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

## జయమ్మకాలనీలో ఎడవల్లి హాత్‌సే హాత్ జోడోయాత్ర

పాల్వంచ, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణంలోని జయమ్మ కాలనీలో హాత్ సే హాత్ అభియాన్ జోడోయాత్రను టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్రకు కొనసాగింపుగా ఇంటింటికీ హాత్ సేఏ హాత్ అభియాన్ యాత్రను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే, ప్రజల కష్టాలు అన్ని తీరుతాయన్నారు. గడప గడపకు కాంగ్రెస్ పార్టీ గురించి ప్రచారం చేశారు. రేవంత్‌రెడ్డి నాయకత్వం బలపరుస్తూ హాత్ సే హాత్ అభియాన్ జోడో యాత్రలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో నూకల రంగారావు, చారీ, రాము నాయక్, చంద్రగిరి సత్యనారాయణ, కొండం వెంకన్న గౌడ్, బత్తుల వెంకటేశ్వరరావు, భానుతేజ, నాగేశ్వరరావు, హరిప్రసాద్, కాటబోయిన కమలాకర్, సుధాకర్‌లు పాల్గొన్నారు.

## తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబ పాలన పోవాలి

### - బీజేపీ పాలన రావాలి: కోనేరు సత్యనారాయణ

### - కేసీఆర్ వన్నీ బూటకపు హామీలు : ఏనుగుల రాకేష్‌రెడ్డి

కొత్తగూడెం, ఫిబ్రవరి 28 - ప్రభాతవార్త:

తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబ పాలన పోవాలని, బీజేపీ పాలన తప్పక రావాలని జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ అన్నారు. కేసీఆర్‌వన్నీ బూటకపు హామీలు... కల్లబొల్లి మాటలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి చెప్పారు. భారతీయ జనతాపార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాగోస బీజేపీ భరోసా యాత్రలో భాగంగా మంగళవారం కొత్తగూడెం నియోజకవర్గం సుజాతనగర్ మండలంలో జరిగిన కార్నర్ మీటింగ్ ముగింపు సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక మంది విద్యార్థులు ఆత్మబలిదానాలు చేసుకుంటే నేడు విద్యార్థుల, ఉద్యోగుల బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణ కల్వకుంట్ల కుటుంబ దోపిడీకి గురి అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనులను మోసం చేసిందని విమర్శించారు. యావత్ తెలంగాణ ప్రజలను మోసం చేసునతన్న కేసీఆర్ పరిపాలనను అంతమొందించి నరేంద్రమోడీ ఆధ్వర్యంలో బీజేపీని అధికారంలోకి తెచ్చేందుకు కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల నాగేశ్వరరావు, పొనిశెట్టి వెంకటేశ్వర్లు, భూక్యా రాజేష్, రవీందర్, నాగేశ్వరరావు, రంజిత్, భూక్యా పూర్ణ, రమేష్‌బాబు, రాపాక రమేష్, హరిహరన్ పాల్గొన్నారు.